స్వతంత్ర భారతసేన
—2 వ పేజీ

అధికలాభాల
ఆర్డినెన్సు రద్దు
—2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

రైల్వే కార్మికుల ఇబ్బందులు
—4-వ పేజీ

రాయలసీమ
గ్రామోద్యోగుల సభ
—3-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. WEDNESDAY. 29th August, 1945. No. 125. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

గురువారం జపాన్ ఆక్రమణ ప్రారంభం

మెకార్థర్ రాకకు టోకియో సమీపమున విపులసన్నాహాలు

శాంతికాములకు శుభవార్త

చైనా - రష్యా ఒడంబడికపై వ్యాఖ్యలు

సన్‌యట్‌సేన్ ఎన్నడోకన్న కల ఈనాడు ఫలించింది

మాస్కో, ఆగస్టు 27: సోవియట్ రష్యా, చైనా చేసుకొన్న ఒడంబడిక షరతులు చూస్తే, ఈ రెండు దేశాల మధ్యా సన్నిహిత స్నేహం ఉండాలని సన్‌యత్‌సేన్ ఎన్నడో కనిన కలఫలించే సూచనలు బహుళంగా కనిపిస్తున్నాయని అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ సంపాదకీయవర్గ విలేఖరి వ్రాశాడు.

సన్‌యత్‌సేన్ చనిపోయే ముందు సోవియట్ ప్రభుత్వానికి ఒకలేఖ వ్రాశాడు. 'నాపని అయిపోయింది. నేను సెలవు తీసుకొంటున్నాను. సోవియట్‌రష్యా, చైనాలు సోదరభావంతో స్నేహంగా మెలిగి, రెండుదేశాల విముక్తికీ చేయీ చేయీ జోడించి పనిచేసేరోజు ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని ఆశిస్తున్నాను' అని ఆయన ఆ లేఖలో వ్రాశాడు.

సోవియట్ రష్యాలో ఇవ్వాళ ఈ ఒడంబడిక వార్తే ప్రధానంగా పరిగణిస్తున్నారు. రేడియోలో ఈవార్తను పదే పదే చెప్పారు.

చైనాకు నైతిక సహాయం, సాధన సామగ్రి సరఫరా పూర్తిగా చేయడానికి సోవియట్ రష్యా ఒడంబడడమే ఈ ఒడంబడికలోని ప్రధానాంశం అని పరిశీలకులు భావిస్తున్నారు. భూమిమీద ఈ రెండు దేశాలకూ ఉన్నంత సరిహద్దు ప్రపంచంలో మరే రెండు దేశాలకూ లేదు. 1924 నుంచీ ఈరెండు దేశాలమధ్యా ఉన్న సంబంధ బాంధవ్యాలు ఈ ఒడంబడికతో దృఢతర మౌతున్నాయి. చైనాతో సమానస్థాయిమీద ఒడంబడిక చేసుకొన్న పెద్ద రాజ్యం సోవియట్‌రష్యాయే అన్నది కూడా ఈ ఒడంబడిక వల్ల తేలింది. చైనాకు రాయబారిని పంపిన మొదటి పెద్ద రాజ్యంకూడా సోవియట్ రష్యాయే. భవిష్యత్తులో చైనా, పసిఫిక్ మహాసముద్రమన్న ఈమిత్రదేశం సహకారాన్నే అధికంగా వాంఛిస్తుందని కూడా విదేశ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా సమస్యలను తీర్చేది అమెరికాయే అనీ, ఆదేశం తమ దయాధర్మాల మీద ఆధారపడుతుందనీ అనుకొనే అమెరికన్లకు ఈఒడంబడిక వార్త అమాంతం కళ్లు తెరపిడిపడేటట్లు చేస్తుందని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు.

ముందంజ రష్యాదే

సంబంధబాంధవ్యాలను గురించి చర్చించేందుకు చైనా సోవియట్ దేశాల ప్రతినిధులు తొలిసారి సమావేశమైనప్పుడు అన్ని సమస్యలనూ పరిష్కరించుకొని, నికరమైన ఒక ఒడంబడిక చేసుకోవాలని సోవియట్ ప్రతినిధులే ముందుసూచించారని నమ్మదగ్గ వర్గాలబ్వారా తెలియవచ్చింది. సోవియట్ ప్రతినిధులు ఈ అభిప్రాయం వెలిపుచ్చడంతోడనే చైనా ప్రధాని టి. వి. సూంగ్ ఈ విషయమై చర్చించేందుకు తనకు అధికారం తెప్పించుకొన్నాడు. అతనట్లా తెప్పించుకోవాలని సోవియట్ ప్రభుత్వం కోరింది.

4 వ పేజీ చూడుడు

జర్మనీలో అమెరికన్ విధాన విఫలత

ఫ్రాంక్‌ఫర్ట్‌సభలో ప్రముఖుల ప్రకటనలు

ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 27: జర్మనీలో అమెరికన్ ఆక్రమణసేనల లక్ష్యాలేమిటో జనరల్ ఐసెన్‌హోవర్ స్పష్టపరిచాడు. అమెరికా ఆక్రమించిన జర్మన్ భూభాగంలో మిలిటరీప్రభుత్వం ఏవిధంగా జరగవలసిందీ చర్చించడానికి ఫ్రాంక్‌ఫర్ట్‌లో అమెరికన్‌రాయబారి రాబర్ట్ మర్ఫీ ఆధ్యక్షతకింద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐసెన్‌హోవర్ ప్రసంగించాడని రాయిటర్ ప్రత్యేక విలేఖరి రిచర్డ్ లోచెండ్స్ తెలియజేస్తున్నాడు. ఐసెన్‌హోవర్ చెప్పినవిషయం ఇది: "జర్మనీలో మనం ఏమిచేయదలచిందీ అందరూ గమనించాలి. గత మేనెల 8-వ తేదీవరకూ మనసేనలు శత్రుసేనలతో యుద్ధం చేస్తూనే వున్నవి. జర్మనీతో యుద్ధం ఆ తేదీన పూర్తిఅయినప్పటినుంచీ, మనసేనలకు మిలిటరీ ప్రభుత్వాన్ని బలపరచడమే కర్తవ్యమైవున్నది."

అమెరికన్ మిలిటరీప్రభుత్వ డిప్యూటీ చీఫ్ కర్నల్ హోడెన్ స్మిత్ ఇలా అన్నాడు: "నాజీజయమును విచ్ఛిన్నం చేయాలనుకున్నాము. ఇందులో విఫలం కావడంవల్ల, ఇటు జర్మనులు, అటు మన ప్రజలుకూడా మన ప్రధాన లక్ష్యాన్ని సాధించాలనే ఉద్దేశం మనకు లేదనిగాని, సాధించలేకపోయినామని గాని అనుకోవచ్చు. జర్మనుల నిత్యజీవితంలో నాజీ ప్రాపకాన్ని ధ్వంసంచేయాలి. నాజీ అనుకూలవాదులను అధికారంనుంచి పూర్తిగా తొలగించివేస్తామని మనం జర్మనులకు స్పష్టపరిచినట్లయితే, మనకు అనుకూలురైన కొత్తవ్యక్తుల నియోగానికి వారు తప్పక ఇష్టపడతారు. కేవలం నాజీలను తొలగించివేసినంతమాత్రాన మన కర్తవ్యం పూర్తికాదు. జర్మన్‌జాతి అంతర్జాతీయంగా చిక్కులు తెచ్చిపెట్టినజాతి. ఈ చిక్కులను వారు ఇదివరకూ తెచ్చిపెట్టారు; ఇకమీదా తెచ్చిపెట్టవచ్చు. ఈ విషయంలో మనం జాగ్రతగా వుండకతప్పదు. ఏది ఎలాగైనప్పటికీ, నాజీల స్థానంలో ప్రజాస్వామ్య హక్కులకోసం, సిద్ధాంతాలకోసం పోరాడినవారినే నియమించడం అవసరం. జర్మనులు ఈ విషయానికి అంగీకరించేటట్లు మనం ఒత్తిడి చేయాలి."

ఆర్థికశాఖ డైరెక్టర్ కర్నల్ జెర్స్ట్లెయిన్ ఇలా మాట్లాడాడు: "ఇదివరలో స్తంభింపజేసిన నాజీనిధులను వ్యయపరిచే విషయంలో పూర్తిగా అధికారం ఏర్పడింది. ప్రముఖ ఆర్థికసంస్థలపై కంట్రోలు సాధించి జర్మనులు ఇదివరలో అనేక కుట్రలు సాగించివున్నారు. ప్రస్తుతం మనం ఏర్పాటుచేసిన మిలిటరీ న్యాయసూత్రాలనుబట్టి, అలాంటికుట్రలు ఇక జరగడానికి వీల్లేదు."

ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

బోస్‌స్మృతి

యావద్భారత దేశ బాష్పాంజలి

శ్రీమతి సరోజినీదేవి సంతాపము

ఉత్తమోత్తముడగు భారత వీరులలో నొక్కడని రంగా

హైదరాబాదు, ఆగస్టు 27: సుభాష్ చంద్రబోసు మరణము విషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యురాలగు శ్రీమతి సరోజినీ నాయుడు ఈ క్రింది ప్రకటనము గావించుచున్నది. సుభాష్ బోసు మరణించెను. చిత్రమును, తీరికలేని కార్యకలాపములతో కూడినదియునగు ఆతని జీవిత నాటకములో సంతాప సంజనకమగు ఆఖరు రంగము సమాప్తమైనది. ఆతని ప్రేమించిన అసంఖ్యాక స్త్రీలకును పురుషులకును ఆతని అస్తమయము భారతజాతికి సంభవించిన గొప్పనష్టము మాత్రమే కాదు. స్వజనమును కోల్పోయిన వారెల్లుదుం పిల్లెదరో అట్టులేవారు దురపిల్లుచున్నారు. ప్రధాన తమమగు కొన్ని రాజకీయ సమస్యల విషయమై ఆయన అవలంబించిన వైఖరి మాలో కొందరికి యెంతమాత్రము యిష్టముగా లేకుండెను. భారతదేశమునకు స్వాతంత్ర్యము చేకూర్చుటకు ఐరోపా ఖండమునందలి ఫాసిస్టు రాజ్యములు యొక్కయు, సామ్రాజ్య తత్వభూయిష్ఠమగు జపానుయొక్కయు తోడ్పాటుకొరకు ఆతడు గావించుకొన్న నిర్ణయము, కేవలము అవివేకము, శోచనీయము అగు నిర్ణయము మాకుఅత్యంత సంతాప కారణమయ్యెను. ఇప్పటికి భారతదేశ దాస్యమును అతడు అపరిమితముగా ఏవగించుకొనుట చేతను, భారతదేశమునకు స్వాతంత్ర్యము చేకూర్చవలెనను గాఢ కాంక్షచే ప్రేరేపింపబడిన వాడగుటచేతను నిస్పృహుడైంది, విపత్కరమగు యిట్టి చర్యకు గడంగెనని మేము స్పష్టముగా గ్రహించితిమి. గర్వము, పట్టుదల, ఉగ్రతతో కూడుకొన్న ఆతని ప్రకృతి తానుగాఖముగా ప్రేమించిన మాతృదేశ రక్షణకై ఒరలో నుంచి పైకి తీసి సర్వదా ఎత్తియుంచబడిన ఉజ్వల కరవాల సన్నిభమై యుండెను. (అ. ప్రె)

ధీరులగు భారతపుత్రులలో నొకడు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: 'గాంధి, నెహ్రూ, పటేలులవలె సుభాష్‌చంద్రబోసు తన జీవితమునందలి ప్రతి నిమిషమును, తమజీవిత సర్వస్వమును మాతృదేశోద్ధరణకు వినియోగించినవారిలో నొక్కడు' అని నేటి సాయంకాలము గాంధి మైదానములో జరిగిన మహాసభయందు ఉపన్యసించుచు ప్రొ॥ ఎన్. జి. రంగాగారు ప్రకటించిరి. సభకు 15 వేలమంది వచ్చిరి. "బ్రిటిషువారి అభిప్రాయ మేమైనను, సుభాష్‌చంద్రబోసు భారతమాత భాగ్యవశమునకన్న ధీరాగ్రేసరులగు పుత్రరత్నములలో నొక్కడు. ఆయనతో మనము యేకీభవింపక పోయినను, ఆతని వైర్యము ఉత్సాహము, పట్టుదల ఆతని గొప్పతనమునకు నిదర్శనములు. స్వతంత్రభారత ప్రభుత్వ మేర్పరుచు మహాత్కార్యమును ఆయన సాధింపవలసి యుండెను. అందుకై ఆతడు యింతత్యాగము చేసెను. ఆతని దేశభక్తి నిరుపమానము, రాణా ప్రతాపసింహుడు

(2 వ పేజీ చూడుడు)

పాట్స్‌డాంషరతులు న్యాయంగానే

ఉన్నవని యుద్ధమంత్రి ప్రకటన

ఆటంబాంబే ఇంతపని చేసిందని జపాన్ ప్రధాని

లండన్, ఆగస్టు 28: జపాన్ ఆక్రమణ కలాపమును సాగింపవలసిన అమెరికన్ సేనల మొదటిదండు నేడు జపాన్ భూభాగముమీద దిగినది. నూటయాభై మంది ఇంజనీర్లు వైమానిక నిపుణులు, మార్గ నిర్మాతలూ ఈ దండులో ఉన్నారు.

టోకియోకు పడ్డెనిమిదిమైళ్లదూరములో ఉన్న అట్సూగి విమానాశ్రయమును నుర మ్మగుచేసి మిత్రవిమానములు దినుటకు వలయు ఏర్పాటుచేయుటకు వీరు అప్పుడేపని ప్రారంభించినారు. జనరల్ మెకార్థర్ ఇవాళ విమానములో ఇక్కడ దిగుతాడు.

సగామీ అఖాతమునుంచి అమెరికన్ నౌకలు కొన్ని టోకియో అఖాతమును ప్రవేశించుటకు బయలుదేరినవి. సగామీ తీరమున ఉన్న జపాన్ చక్రవర్తి మందిరములో జనరల్ మెకార్థర్ కార్యాలయము ఏర్పాటు అవుతుంది.

సగామీ అఖాతములో ఉన్న మిత్రనౌకాదళము ఇరవైనాలుగు గంటల్లో టోకియో అఖాతముచేరుటకు బయలుదేరవచ్చును. జపాన్ భూభాగము మీద మిత్రసేనలు గురువారం పొద్దువారకట్ట 8-45 గంటలకు దిగటం ప్రారంభించును. టోకియో అఖాతములోనూ, సగామీ అఖాతమునుంచి అక్కడకు పోయేమార్గమున్నూ గనుల నన్నింటిని తీసివేసి సురక్షితము చేసినట్లు వర్తమానము రాగానే అమెరికన్ సేనాని అడ్మిరల్ ఆస్కార్ సిబార్డెర్ నౌక ముందు బారితీసుంది.

మణిలాలో జపాన్ మాతలతో ఒప్పందమైనదానికంటే ఎక్కువగా అమెరికన్ సైనికదళములు సెప్టెంబరు 1 వ తేదీన యోకొహామాటాటియామా రేవులలో దిగునని జనరల్ మెకార్థర్ జపాను సైనిక కార్యాలయమునకు తెలియజేసినాడు.

మనిలానుంచి వచ్చిన వర్తమానము ప్రకారము జనరల్ మెకార్థర్ 27 రాత్రి టోకియోకు బయలుదేరునని తెలుస్తూ ఉన్నది.

జపాన్ మంత్రివర్గము సమావేశమై లొంగుబాటుకొరకు పూర్తి కానందున సెప్టెంబరు 1 వ తేదీన ప్రారంభము కావలసిన జపాన్ పార్లమెంటు సభ 4 వ తేదీన ప్రారంభం అయ్యేటట్లు తీర్మానించినారు.

"ఆటంబాంబే ఇంతపని చేసినది"

ప్రభుత్వ ఉద్యోగస్థుల సమావేశములో ప్రసంగించుచూ జపాన్ ప్రధానమంత్రి హిదాషీకునీ ఆటంబాంబువల్లనే జపాన్ యుద్ధకాండను విరమించవలసి వచ్చినదని చెప్పినాడు. సెప్టెంబరు 4 వ తేదీన ప్రారంభంగానున్న జపాన్ శాసనసభకు సంబంధించిన విషయములను చర్చించుటకే ఈ సమావేశము జరిగినది.

వివిధ రంగములలోని జపాన్ సేనల ఉద్దేశించి జపాన్ యుద్ధమంత్రి షిమొమూరా "వెంటనే యుద్ధచర్యలను విరమించండి. నిష్ప్రయోజనమగు పోరాటమును సాగించుటవలన జపాన్ ప్రజలక్షోభ అధికమగుటకన్న వేరుఫలితములేదు." అని హెచ్చరించినట్లు టోకియోరేడియో ప్రకటించింది.

జపాన్ సైనికులకు పాట్స్‌డామ్ షరతులు న్యాయంగానే ఉన్నవనీ, జపాన్ ప్రజలు నేటి దాసోహస్థితి నుండి తిరిగి లేవాలనీ, జపాన్ పునర్నిర్మాణమే అందరి ఏకలక్ష్యముగా ఉండవలెననీ కూడా ఈయన హెచ్చరించినాడు.

(2-వ పేజీలో)

నిషేధాలు పూర్తిగా తొలగాలి

లాహోర్‌సభలో పండిట్‌నెహ్రూ ప్రకటన

రాజకీయఖైదీలందర్నీ విడుదలచేయాలని హెచ్చరిక

లాహోరు, ఆగస్టు 27: 'వ్యవస్థల మీదా, వ్యక్తులమీదా ఇంకా ఉన్న నిషేధాలన్నిటినీ తొలగించవలసిందనీ, ఖైదీలనూ, డిటెన్యూలనూ, ఇతరులనూ అందరినీ విడుదల చేయవలసిందనీ పంజాబు ప్రభుత్వాన్నీ, ఇతర రాష్ట్రీయ ప్రభుత్వాలనూ కోరుతున్నాను' అని పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఇవ్వాళ అ. ప్రె. విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు.

పంజాబులో తనంటే ప్రజలు కనపర్చిన అపారప్రేమానురాగాలను గురించి నెహ్రూ తూ,

'ఇంతమంది పురుషులూ, స్త్రీలూ ఈవిధంగానే నంటే ఇంత ఉత్సాహం చూపుతున్నారంటే అదంతా వ్యక్తిగతమైనది కాదని నాకు తెలుసు. వారి హృదయాలలో ఏదో అవ్యక్తచిహ్నం ఉంది. దానికీ నాకూ ఏదోసంబంధం ఉన్నదని వారనుకొంటున్నారు. దాని కోసం, భారతదేశ స్వాతంత్ర్యం కోసం మనం చిల్లరతగాదాలూ, పార్టీకక్షలూ వ్యక్తిగత ద్వేషాలూ విస్మరించి త్రికరణశుద్ధిగా పాటుపడాలి అని నెహ్రూ అన్నాడు.

సభలకు రావడం, నివాదాలు చేయడం చాలదనీ, అందరూ కాంగ్రెస్‌లోచేరి, పనిచేయాలనీ, ప్రతిగ్రామంలోనూ, పట్టణంలోనూ, కాంగ్రెసు సంఘాలు కాంగ్రెస్ స్వాతంత్ర్యసందేశాన్ని రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్య సందేశాన్ని, ప్రతి వ్యక్తికీ తెలియచేయాలనీ, అన్నిరాష్ట్రాలలోనూ కాంగ్రెసుపై నిషేధాలు రద్దుకావడమో, రద్దు అవుతూండడమో జరుగుతోంది కనక ఇక వెంటనే కాంగ్రెసులో సభ్యులను చేర్చుకోవడం ప్రారంభించాలనీ నెహ్రూ అన్నాడు.

పంజాబు చాలా ఆశ్చర్యమైన రాష్ట్రమనీ, పంజాబీలు మంచి శక్తివంతులూ, దయార్ద్ర హృదయులూ అనీ, కాని ఈశక్తి అంతా అపమార్గాలలో వృథాకాకుండనీ, అది ఇకనైనా దేశస్వాతంత్ర్యం కోసము, ఐకమత్యం కోసం వినియోగం కావాలనీ, భారతీయులమనే గౌరవ ప్రతిష్ఠలుగల వారందరూ ఆ గౌరవ ప్రతిష్ఠలను ప్రదర్శించగా, అకళంకంగా ఉంచుకొని దేశాన్నీ, ప్రపంచాన్నీ ఎదుర్కొంటున్న పెద్దసమస్యలను గురించి ఆలోచిస్తూ, దారిద్ర్యం అనేమాట వినపడని స్వతంత్ర భారత నిర్మాణానికి శాయశక్తులా పని చేయాలని నెహ్రూ అన్నాడు.

'నిన్నా మొన్నా జరిగిన బహిరంగ సభలలో లాహోరు పౌరులు చూపిన ఉత్సాహానికి కృతజ్ఞుణ్ణి. 25 వ తేదీ రాత్రి జరిగిన సభకు వచ్చినంతమంది ప్రజలు ఎన్నడూ చూసిన జ్ఞాపకం లేదు. మైక్రోఫోనూ, కౌడ్ స్పీకర్లూ చెడిపోయినా, చీకట్లో కూర్చోవలసివచ్చినా లక్షలకొలదీ ప్రజల సమూహం ఇంత ఓర్పుతో కూచున్నారు. నిన్న కూడా మూడు నాల్గు గంటలు వ్యవధిలో లక్షమంది సభకు వచ్చారు. ఏర్పాట్లు చాలా బాగా జరిగాయి. అని నెహ్రూ అన్నాడు.

ఈసారి స్థిరపరిష్కార ప్రయత్నం

కాంగ్రెస్ ఎన్నికలలో తన బలాన్ని, ప్రతిష్ఠనూ బాగా ఉపయోగిస్తుందని,

2 వ పేజీ చూడుడు

ఇండియామంత్రి పెథిక్ లారెన్సుతో వైస్రాయి వేవెల్ సమాలోచన

సర్ స్టాఫర్డ్‌క్రిప్స్‌కూడా పాల్గొనే సూచన

లండన్, ఆగస్టు 27: వైస్రాయి లార్డ్ వేవెల్ ఈరోజుఉదయం ఇండియా కార్యాలయానికి వెళ్లి ఇండియా కార్యదర్శి లార్డ్ పెథిక్‌లారెన్స్‌తో సమాలోచనలు ప్రారంభించాడు. రాజకీయ సంస్కరణలశాఖ కమిషనర్ రావుబహదూర్ వి. పి. మీనన్ కూడా లార్డ్ వేవెల్ వెంట ఇండియా కార్యాలయానికి వెళ్లాడు. భారతరాజ్యాంగంలో ఏవైనా సంస్కరణలు అవసరమైనట్లయితే, మీనన్, వైస్రాయి వేవెల్‌కు తగిన సలహాలు ఇస్తాడు. 27-వ తేదీ రాత్రి బ్రిటిష్ ప్రధాని అధికారభవనమైన 10, డౌనింగువీధిలో అట్లీతో వేవెల్ విందారగిస్తాడు.

వేవెల్ ఇక్కడ జరిపిన సమాలోచనలను గురించి ఇప్పటివరకు అధికారప్రకటన ఏదీ వెలువడలేదు.

యార్క్‌షైర్‌పోస్టు వ్యాఖ్య

"యార్క్‌షైరుపోస్టు" లండన్ విలేఖరి ఇలా వ్రాశాడు.

"భారతదేశ వ్యవహారాలన్నిటిని గురించీ లార్డు వేవెలు సమాలోచనలు జరుపుతాడు. ఇలాటి సమాలోచనలు అవశ్యం జరగవలసిందే. జపాను యుద్ధసమాప్తి కారణంగా ఈ అగత్యం ఏర్పడింది. జపానుపై దండయాత్రకు భారతదేశాన్ని ప్రముఖ ఆశ్రయంగా తయారు చేశాము. సాధ్యమైనంత భారతదేశ మిలిటరీ ప్రాధాన్యం తొలగిపోయింది. ఆర్థిక సంబంధమైన, తదితర సంబంధమైన సమస్యలను పరిష్కరించవలసిన సమయం వచ్చింది. బ్రహ్మాండమైన పునర్నిర్మాణ కార్యక్రమాన్ని సాగించవలసి వున్నది. రాజకీయ రంగంలో కొత్తమార్పులు చేర్చవలసివున్నది కాదా అని ప్రశ్నించడం సహజమైన విషయమే. ఇటీవల జరిగిన సమాలోచనల ఫలితంగా ఇంగ్లండు, భారతదేశాల మధ్య సామరస్యం ఏర్పడింది. ఐతే, సమావేశం విఫలమైనట్టయితే నిజమే. ఇందుకు కారణం మన్లిబరీసు నాయకుడు జిన్నా షర్తుల జాబితాను సంపాదించ పోవడమే.

2-వ పేజీ చూడుడు.

వస్త్రాలకంట్రోల్ ఆర్డర్

బొంబాయి, ఆగస్టు 27: ఇండియా గెజెట్టులో 1945 ఆగస్టు 18 వ తేదీన సెంట్రల్ గవర్నమెంటువారు కాటన్ క్లాత్ అండ్ యారన్ కంట్రోల్ ఆర్డరు (1945) ను సవరణచేస్తూ ఆ సవరణలకుగా రెండు క్లాజులుగా ప్రకటనము చేసినారు.

నూలుతీయడమున్నూ గుడ్డలు నేయడమున్నూ ఉన్న మిల్లులో ఎన్నిమగ్గములు ఉంచవలసిందిన్నీ ఎంతనూలుకొనుక్కోవలసిందిన్నీ నిర్ణయము చేసినారు. ఈ మాదిరి నూలు తయారుచేసి నేసేమిల్లులవారు ఇదివరలో నూలు అమ్మకముచేస్తూ ఉన్నట్లయితే వారు 1944 వ సంవత్సరములో అమ్మకము చేసిన నూలు సరుకు మొత్తములో నాల్గోవంతుకు తక్కువలేకుండా ఇకముందు అమ్ముకూ ఉండవలెను కేవలము నూలుమాత్రము తయారుచేసే మిల్లుల వారు టెక్‌స్టయిల్ కమిషనరు అనుమతి లేకుండామరమగ్గాలను పెట్టడానికివీలు లేదు

టెక్‌స్టయిల్ కమిషనరు మరొకవిధముగా ఆజ్ఞాపిస్తే తప్ప లేకపోతే మిల్లుల వారందరున్నూ 1450 గజాలకు తక్కువ లేకుండానూ 1550 గజాలకు ఎక్కువ కాకుండానూ గుడ్డలజేళ్లను కట్టవలసి ఉంటుంది.

క్రిప్స్ కూడా పాల్గొనవచ్చు

లండన్, ఆగస్టు 27: ప్రధాని అట్లీతోనూ, ఇండియామంత్రి పెథిక్‌లారెన్స్‌తోనూ వైస్రాయి లార్డువేవెల్ జరిపే సమాలోచనలలో సర్ స్టాఫర్డ్‌క్రిప్సుకూడా పాల్గొనవచ్చునని "న్యూస్ క్రానికల్" పత్రిక రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

గతసారి వైస్రాయి లండన్ వచ్చినప్పుడు, భారతసమస్యా పరిష్కారానికై లార్డువేవెల్ తాను తయారుచేసిన పథకాన్నే బ్రిటిషుమంత్రివర్గానికి తెలియజేశాడనీ, అప్పటి ఇండియామంత్రి అమెరీ ఆ పథకాన్ని బాగా మార్చివేశాడనీ, ఆవిధంగా మార్చివేసిన పథకంతో వేవెల్ భారతదేశానికి వెళ్ళవలసివచ్చిందనీ కూడా ఇదేవిలేఖరి తెలియజేస్తున్నాడు.

భారతదేశంలో బాధ్యతాయుత జాతీయప్రభుత్వాన్ని స్థాపించాలన్నది కార్మికప్రభుత్వంవారి లక్ష్యం కాబట్టి, ఈ లక్ష్యానికి వేవెల్ తొలిసూచనలు ఎంతవరకు అనుగుణంగావుండగలవో ఇండియామంత్రి పెథిక్‌లారెన్సు పరిశీలించి తెలుసుకుంటాడు.

బ్రిటిషు కార్మికప్రభుత్వంతో సంప్రదించడానికి లార్డువేవెల్ లండన్‌వచ్చాడనే వార్తలను లండన్ పత్రికలు పెద్దకిర్లీకలతో ప్రకటించినవి. ప్రముఖపత్రిక

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరుసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దినువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివసం॥ శ్రావణ బ॥ సప్తమి
1945 సం॥ ఆగస్టు 29 బుధవారం
బు॥ సు॥ రా॥ 2-46 భర ప 10-13 వర్జ్యం
రా॥ 9-22 మె॥ 10-51 కు.

బ॥ అష్టమి ఆగస్టు 30 గురువారం
సు॥ అ॥ రా॥ 12-23 కృ॥ ఉ॥ 8-27 వర్జ్యం
రా॥ 11-28 మె॥ 12-58 కు॥ శ్రీకృష్ణజయింతి.

ఆంధ్రపత్రిక
పార్థివసం॥ శ్రావణ బ॥ సప్తమి
బుధవారము

గ్రామోద్యోగులు

చిత్తూరులో మొన్న శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన రాయలసీమ గ్రామోద్యోగుల సభానిర్ణయములనేకములు, ప్రభుత్వముయొక్క, ప్రజలయొక్క సానుభూతిని పొందవలసినవిగా యున్నవి.

భారత నాగరికతకు ఆర్థిక జీవనమునకు, గ్రామసీమ యేవిధముగ పునాదిగానున్నదో, అదేవిధముగ భారతప్రభుత్వ పరిపాలనా యంత్రమునకు, గ్రామోద్యోగులు వెన్నెముకగా నున్నారు. అధికారరీత్యా, అనధికారరీత్యా, గ్రామస్థులకు, గ్రామోద్యోగి వివిధ విధముల సేవచేయుచున్నాడు. నేటి ప్రభుత్వ నిర్మాణము ననుసరించి గ్రామోద్యోగి దానికి చివరిబురుజు. ఆధునిక రవాణా సౌకర్యములు లేక ప్రభుత్వ కేంద్రములకు దూరమై యున్న మారుమూల గ్రామములలో గ్రామోద్యోగి ప్రభుత్వ ప్రతినిధి. అతనిని ఆధారము చేసికొనే ప్రభుత్వ చక్రము తిరుగవలసియున్నది. శ్రీ రామలింగారెడ్డిగారు వర్ణించినట్లు అతను ప్రభుత్వ సర్వశాఖల సంపుటి.

అయితే ప్రభుత్వాంగ నిర్మాణములో ఇతని కింత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నప్పటికీ కూడ అతనికి లభించే గౌరవ భృతులు చూచిన అతి నీచముగా నున్నవి. ప్రభుత్వ నిర్వహణ విధానములో అతనిపాత్ర దొడ్డది. భృతి విధానములో మాత్రము బహుస్వల్పమైనది. ఈ విధముగా ప్రభుత్వములో ఇతని పాత్ర విపర్యాసపాత్రమైనది. గ్రామోద్యోగి వ్యవస్థ చరిత్రాత్మకమైనదే గాక, ఇంచుమించు ప్రభుత్వమునకు నేటి ఐ. సి. ఎస్ వ్యవస్థ అంత ప్రాముఖ్యమైనది.

ఈ విషయమును ప్రభుత్వ దృష్టికి తెచ్చి తమ భృతిని హెచ్చించవలసినదని గ్రామోద్యోగసంఘములు చాలరోజులుగ అలజడి చేయుచున్నవి. కాని ప్రభుత్వము దానిని గమనించలేదు. ఘామూలుగా ఈ విషయమై విమర్శవచ్చినపుడు గ్రామోద్యోగులు, తమ కాలమంతయు ప్రభుత్వ సేవలో వినియోగించుటలేదనీ, వారికి ఇతర వ్యాసంగములుకూడ నున్నవని చెప్పుట కద్దు. కాని నిజ పరిస్థితివేరు. అతనికి మిగత ప్రభుత్వ కార్యాలయోద్యోగుల వలె నిర్ణీతకాలము పనిచేయవలెననీ, హాజరుపట్టీ మొదలయిన నిబంధనలు లేకపోవచ్చును. అయితే దానికి తగినట్లు మిగత ఉద్యోగుల సదుపాయములు కూడ లేవు కదా? కొన్నిమాసములలో గ్రామోద్యోగులు అనుభవించవలసిన పాట్లు మిగతవారికేమి తెలియును! కలెక్టరాఫీసు పని మీద, తాలూకాఆఫీసు పని మీద, కరణము, అనేకమైన స్వంతఖర్చుమీద దారిఖర్చుభత్యము లేకుండ వెళ్లవలసియున్నది. ఇదిగాక ఆయా అధికారులచుట్టూ తిరిగి వారికి చేయవలసిన సేవను గురించి చెప్ప నవసరము లేదు. కాబట్టి శ్రీ రామలింగారెడ్డిగారు చెప్పినట్లు వారి జీతములు హెచ్చింపుచేసి, పార్టుటైము ఉద్యోగులని మిగిలిన ప్రభుత్వోద్యోగుల సదుపాయము లేవీ వీరికి తగ్గించ కూడదు. వారు ఇతర వ్యాసంగములను అనలంబించుటకు ఉద్యోగభృతి అతి స్వల్పమవుటయే కారణము. అలజడి చేయగా ఈ మధ్య ప్రభుత్వము వారికి కరువు భత్యము ఇచ్చిరి. దానివల్ల గ్రామోద్యోగులుకూడ, ఇతర ప్రభుత్వోద్యోగులంటి వారనే సూత్రమును ప్రత్యక్షము గాకపోయినను పరోక్షముగా గుర్తించినట్లేకదా?

గ్రామోద్యోగ ఉద్యోగములు వంశపారంపర్యంగా ఉండవలెనను విషయమున ఈ మధ్య భిన్నాభిప్రాయములు వచ్చినవి. కాని వంశపారంపర్య పద్ధతే సాగింపవలెనను దానికే దేశములో ఎక్కువ బలమేర్పడినది. రాయలసీమ గ్రామోద్యోగులసభ ఆ పద్ధతిని బలపరచటమేగాక శ్రీ రామలింగారెడ్డిగారు కూడ దానికి సుముఖులగుట గమనింపదగినది. దానిని నిర్మూలించిన, వారు చెప్పినట్లు గ్రామములో పరిపాలన కుంటుపడి తీరును. వంశపారంపర్యంగా ఉద్యోగము వచ్చినప్పటికీ గ్రామోద్యోగి పరీక్షలో ఉత్తీర్ణుడవవలెనను నిబంధన యున్నది కదా?

పంచాయతీబోర్డు, కోర్టులలో, ఓటింగుహక్కు లేక, సభ్యులుగా నుండి, చర్చలలో పాల్గొనుట ఏర్పాటు జరుగవలెనను సూచన కూడ గమనింపవలసినదే. కేవలము సౌకరుగా గాక, గ్రామ సౌభాగ్యమునకు కృషిచేయు సంస్థలలో ప్రవేశమున్న అతని ఉద్యోగమునకు గౌరవమధికమయి విధ్యుక్తధర్మము నెరవేర్చుటలో అతనికి ఉత్సాహము, బాధ్యతా భారము హెచ్చగును.

శ్రీ రామలింగారెడ్డిగారు చెప్పినట్లు, గ్రామములనుండి, శిస్తు, పన్నుల రూపేణ ప్రభుత్వము విశేషముగా పుచ్చుకొనడమే గాని, సదుపాయములను కలుగచేయుటలో లోభత్వమునే ప్రదర్శించుతూ వచ్చినది. అయితే వారు సూచించినట్లుగా ప్రతి గ్రామము రెవెన్యూనుండి, నూటికి 50% వంతులు వేరుచేసి, ఒక బోర్డు నేర్పాటుచేసి, దానికి వ్యయాధికారము నిచ్చుట ఎంత వరకు అనుసరసాధ్యమో, సమంజసమో చెప్పుట కష్టము.

సింగపూరుకు బ్రిటిష్ నౌకలకదలిక

రంగూను, ఆగస్టు 28: దక్షిణ ఆసియాలో జపాన్ సర్వసేనానిగా పనిచేసిన కౌంట్ జోషీ టెరాషీక్ అడ్మిరల్ మౌంట్ బాటెన్ మధ్య యుద్ధవిరామ ఒడంబడికపై సంతకాలు చేసుకోవడం పూర్తి అయింది కాబట్టి, సింగపూరు ఆక్రమణకు బ్రిటిషు నౌకాబలాలు ఈరోజే కదలిపోగలవు. ఈ బ్రిటిషు నౌకలు ఉత్తరపు కోసం ఎదురు చూస్తున్నవి.

పెనాంగ్‌దిశగా 'నెల్సన్'

కొలంబో, ఆగస్టు 28: "నెల్సన్" అనే పెద్ద యుద్ధనౌక, దాని తోపాటు మరికొన్ని నౌకలు కలసి పెనాంగ్ దిశగా వెళ్లుచున్నవని బ్రిటిషు ఇండియన్ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. ట్రూయిజర్ "లండన్" మరికొన్ని నౌకలు కలసి త్వరలోనే సబాంగ్‌ను చేరబోతున్నవి.

సుభాష్ బోస్

(1-వ పేజీ తరువాయి)

అక్షరము జయప్రదముగా నెరవేర్చగలిగినా? ఝాన్సీరాణి లక్ష్మీబాయి బ్రిటిషుసామ్రాజ్యతత్వమును నెదుర్కొనగలిగెనా! తిప్పూసుల్తాను యెంతతీవ్రముగా ప్రయత్నించినప్పటికి బ్రిటిషుసామ్రాజ్యతత్వము నెదుర్కొన గలిగెనా? ఇట్టులే సుభాషుచంద్రబోసుగారుగూడ తన దేశస్వాతంత్ర్యమునకై పోరాడి మరణించెను. ఇప్పుడు భారతదేశ సార్వజనికాభిప్రాయము కనుగొన్నయెడల ప్రజలలో 100 కి 80 వంతులు సుభాసు జేశోద్ధారకుడనీ భారతమాతకు అత్యంత ప్రేమాస్పదుడను పుత్రుడనీ ప్రకటించెదరనుట నిస్సంశయము' అని ప్రొ. రంగాగారనిరి.

సుభాష్‌బోసు జేశద్రోహియని, శత్రువుల ఏజంటని రెడ్‌స్టార్ పత్రిక గావించిన ఆరోపణలను రంగాగారు తీవ్రముగా నిరసించిరి. బలహీనులపక్షమున అధికారం లేనివారిపక్షమునపోరాడుచున్నట్లు చెప్పకొనుచున్న రష్యా మన జాతీయ నాయకుని ఈ విధముగా అవమానించుట మానవకోటి దౌర్భాగ్యమని రంగాగారనిరి.

గాంధి పలుకుబడి తన్నచుండెనని ఆగస్టు తీర్మానము గావింపబడిన అవసరమున రెడ్‌స్టార్ పత్రిక ప్రచురించిన వార్తను పురస్కరించుకొని ప్రొ॥ రంగాగారిట్లు చెప్పిరి. 'ఏ ఉద్దేశ్యముతో వారిట్లనుచున్నారో మనకు తెలియదు. కాంగ్రెసు, గాంధిపలుకుబడి సంపూర్ణముగా తగ్గిపోయినప్పుడు తాము భారతదేశముపై ఆధిపత్యము నెరపగలసమరని రష్యావారును, కమ్యూనిస్టులును తలచుచున్నారు. రష్యా బ్రిటనులు భారత ప్రజాభిప్రాయమును తెలిసికొనెదరు గాక! భారత స్వాతంత్ర్యము చూపుమేరలో నున్నది. గాంధిమహాత్ముని స్వప్నం ఆయన జీవితకాలములోనే నిజమగుటకై మనము కృషిచేసెదము గాక!

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారిని, శ్రీ శరచ్చంద్రబోసుగారిని వెంటనే విడుదలచేయవలెనని రంగాగారు ప్రభుత్వమువారిని హెచ్చరించిరి.

ప్రొ॥ రా॥ కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ మోహన్‌లాల్ సాక్సేనాగారుగూడ ఉపన్యసించిరి. ఓ. ప్రె.

బొంబాయి కార్పొరేషనసభ

వాయిదా

బొంబాయి, ఆగస్టు 27: నేడు సమావేశమైన బొంబాయి కార్పొరేషను సభ సుభాష్‌చంద్రబోసు మరణమునకు సంతాపము తెలుపుచు తీర్మానము గావించిన మీదట యెట్టి కార్యక్రమము నిర్వర్తింపకుండ వాయిదాపడెను. బోసుగారు దేశశ్రేయోమునకై సర్వస్వము ధారబోసిన ధీరుడనీ, పట్టుదలతో దేశసేవ చేసినవాడనీ, ప్రజలకు గౌరవాస్పదుడను నాయకుడనీ తెలుపు తీర్మానము నొకదానిని మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. కే. పటిల్‌గారు ప్రతిపాదించిరి. నిలుచుండి అందరు ఏకగ్రీవముగా తీర్మానము నామోదించిరి.

కలకత్తాలో

కలకత్తా, ఆగస్టు 27: కలకత్తా విద్యార్థులు నేడు 'సుభాష్ దినము' జరిపిరి. చాలమంది విద్యార్థులు తమ పాఠశాలలకు కళాశాలలకు వెళ్లలేదు. వివిధ విద్యార్థి సంస్థల కార్యాలయములపై త్రివర్ణ జాతీయ పతాకము సగమువరకు దించి వేయబడెను. విద్యార్థులు వీధులలో తిరిగి ఒక సభగావించిరి. బోసుగారి గౌరవార్థము ఒక నిమిషము అందరు నిశ్శబ్దముగా నుండిరి. 'గొప్ప భారత నాయకుడు' అని బోసుగారి మరణమునకు సంతాపము తెలిపుచు తీర్మానము గావింపబడెను.

ఢాకాలో

ఢాకా, ఆగస్టు 27: కి॥ శే॥ సుభాష్ చంద్రబోసు గౌరవార్థము ఢాకా విశ్వవిద్యాలయము, ఇతర సంస్థల విద్యార్థులు తమ తరగతులకు వెళ్లమానిరి. తరువాత విశ్వవిద్యాలయ విద్యార్థులు సభగావించి, బోసుగారి మరణమునకు సంతాపము తెలిబుచ్చు తీర్మానము గావించిరి. ఢాకా బార్ అసోసియేషనువారుగూడ బోసుగారి మరణమునకు సంతాపము తెలిబుచ్చిరి. శరచ్చంద్రబోసును విడుదల చేయవలెనను తీర్మానమునుగూడ వారు గావించిరి. అ. ప్రె.

సిమ్లా

సిమ్లా, ఆగస్టు 27: కి॥ శే॥ సుభాష్ చంద్రబోసు గౌరవార్థము యిచ్చటి హిందూ దుకాణములలో చాలభాగము నేడు మూసివేయబడినవి. అ. ప్రె.

సూరత్

సూరత్, ఆగస్టు 27: నేడు ఈనగరములో 'సుభాష్‌దినము' జరిపిరి. చాలదుకాణములు మూతపడియుండెను. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేదు.

సూరత్‌నగర కాంగ్రెస్ కమిటీవారు నేటి సాయంకాలము సభజరిపి సుభాష్ బోసు మరణమునకు సంతాపము తెలిబుచ్చు తీర్మానము గావించిరి. సూరత్ సమస్తాన్ సమితివారుగూడ బోసుగారిమరణమునకు సంతాపము తెలిబుచ్చు తీర్మానము గావించిరి. అ. ప్రె.

సతారా రహస్యోద్యమం

కాంగ్రెసువారి పని

అమెరికన్ విలేఖరి కథనం

పూనా, ఆగస్టు 26: అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికావారి స్టాఫ్ కరెస్పాండెంటు విలియం ఫిప్పు అనే ఆయన సతారా నుంచి వచ్చిన బాటసారులవల్ల తెలుసుకొని ప్రకటిస్తున్న విషయము.

బొంబాయి గవర్నమెంటువారు ఎవరి నయితే దుండగీండ్లని చెప్పినారో ఆకాంగ్రెసువారులే సతారా జిల్లాలో శాంతి భద్రతలను నెలకొల్పినారు.

సతారాలో సేరాలు జరగకుండా రాష్ట్రీయ ప్రభుత్వమువారు చేయలేకపోయినందువల్ల ఈ జిల్లాలో గ్రామీణుల సాయముతో స్వయం పరిపాలనోద్యమము బయలుదేరిందని చూచినవారు చెపుతున్నారు.

సతారా జిల్లా నాయకులు ఎవరున్నూ సేరాలు చేసినట్లు గ్రంథము (రికార్డు) లేదు. వారందరూ 1942 వ సంవత్సరపు శాసనోల్లంఘనోద్యమములో పాల్గొన్న వారేమోనని అనుకోవడమువల్ల వారినందరినీ నేరస్థులని గవర్నమెంటువారు అంటున్నారు.

1942 వ సంవత్సరము నుంచి కాంగ్రెసువారు గ్రామీణుల శ్రేయస్సు కోసము రహస్యముగా పనిచేస్తున్నారనే విషయాన్ని బొంబాయి గవర్నమెంటువారు కాంగ్రెసు వర్కింగ్ కమిటి సభ్యులు విడుదలయి బయటకు వచ్చేటంతవరకున్నూ బహిరంగముగా ప్రకటించలేదు.

ఆజిల్లాలో దుండగులు స్వతంత్రముగా సాగించిన రహస్యోద్యమానికిన్నీ రాష్ట్రసేవాదళానికిన్నీ సంబంధములేదు. అట్లా అయినప్పటికిన్నీ సతారాలో తమ స్వప్రయోజనముకోసము బయలుదేరిన దుండగుల కిందనే కాంగ్రెసువారిని ప్రభుత్వము వారు జమకట్టినారు.

సతారాజిల్లాలో ప్రజలను పీడించి రాష్ట్రీయప్రభుత్వమువారి దండనకు పాలుపడనివారినిన్నీ ప్రభుత్వానికి ప్రజలమీద సేరాలుచెప్పినవారినిన్నీ దేశభక్తులు శిక్షించినారు.

కాంగ్రెసువారి రహస్యోద్యమము సాగకపూర్వము సతారాజిల్లాలో సేరాలు మిక్కుటముగా జరుగుతూ ఉండేవి. గ్రామాలలో రైతుల పయిరులను రాత్రిపూట కోసుకొనిపోయేవారు. ఇప్పుడు దొంగతనాలు- బందిపోట్లు జరగడము లేదు. పొలములలో ఏవస్తువులయినా ఎంతకాలము పారవేసి ఉంచినా ఎత్తుకొనిపోయేవారులేరు. యుద్ధము నుంచి గ్రామాలలో దొంగసారాయికాచి దొంగతనముగా అమ్ముతూ ఉండేవారు. అదురాచారమున్నూ పోయింది. ఇదంతా దేశభక్తులయినవారు నిగూఢముగా పని చేసినందువల్లనే జరిగింది.

గవర్నమెంటువారు చెప్పే అమానవీయ శిక్షలన్నీకూడా కొడిలను లాఠీలతో కొట్టడములోనున్నూ పోలీసువారికి వర్తమానాలు చెప్పేవారు పారిపోవడానికి చేసేప్రయత్నాలలో జరిగిన ప్రమాదములు. ఉభయపక్షాలా అత్యాచారాలు జరిగినవి. కొడిలను ప్రభుత్వమువారు పెట్టినారు. వారిపనులు సాగనీయకుండా రహస్యోద్యమువారు ప్రతీకారమున్నూ చేసినారు.

ప్రజలకోర్టులనుపెట్టి ఒక్కరూపాయి పెట్టిస్తే విచారణచేసి న్యాయము చెప్పినారు.

సతారాజిల్లా బహుకాలమునుంచీ సేరాలు చేయడానికి పేరుపడ్డది. అక్కడ కాంగ్రెసువారు రహస్యోద్యమముతో గ్రామాలను బాగుచేసినారు. గ్రామాలలో పాఠశాలలు పెట్టినారు. మంచి లైబ్రరీలు పెట్టినారు. ఈ విషయాలన్నీ ఆప్రాంతములో సంచారము చేసినవారివల్ల తెలుసుకొన్నట్లు అమెరికన్ వార్తా సంస్థ తెలియజేస్తూఉంది.

సతారాలో పటాలాలు

బొంబాయి, ఆగస్టు 26: సతారాజిల్లాలో బొంబాయిప్రభుత్వమువారు పటాలములను పెట్టినట్లు ప్రభుత్వమువారు ప్రకటించినారు.

ప్రభుత్వ ప్రకటన

బొంబయి, ఆగస్టు 28: ఈ ప్రకటన పత్రమును చింపినవారికి 2 వేల రూ. జరిమానా విధిస్తాము. 1 కాలు, 1 చెయ్యి నరికి వేస్తాము" అని మహారాష్ట్ర భాషలో దౌర్జన్యకారులు సతారాజిల్లాలో ఒక పత్రమును అంటించినట్లు బొంబయి ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలియజేస్తున్నది.

ఇలాంటి అత్యాచారములు చాలా చేయబడినవనీ, ఈ ప్రకటన నెల్లడిచేస్తున్నది. ప్రజలను భయభ్రాంతుల చేయవలెనని జరుపబడుతూ ఉండిన ఈ చర్యలను అరికట్టుటకు బొంబయి ప్రభుత్వము కఠినమైన చర్య తీసుకుంటూ ఉన్నది.

ప్రభుత్వమువారు తమ అభియోగమును సమర్థించుకొనుటకు అనేక ఉదాహరణలను ఈ ప్రకటనలో చేర్చినారు.

పండిట్ నెహ్రూ

(1-వ పేజీ తరువాయి)

వేవెల్ పథకం యుద్ధకాలానికి మాత్రం సంబంధించిన తాత్కాలిక ఏర్పాటనీ, ఈ సారి స్థిరపరిష్కారానికే ప్రయత్నం జరుగవచ్చనీ, ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏమీ లేదనీ, స్వాతంత్ర్యం అన్న ఆశయాన్ని మనస్సులో ఉంచుకొని వీటిలో పాల్గొనాలనీ నెహ్రూ ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ అన్నాడు.

పంజాబు కాంగ్రెస్ ప్రముఖుడు మౌలానా దావూద్ ఘజ్నవీ నాయకత్వాన జాతీయ ముస్లిముల ప్రతినిధివర్గం ఒకటి నేడు నెహ్రూను కలుసుకొన్నది. ముస్లిం మజ్లిస్ కార్యవర్గ సభ్యుడు అల్ మస్జీదియల్ హుసన్ కూడా రాయబార వర్గంలో ఉన్నాడు.

వీరి తర్వాత 40 మంది ముస్లిం యువకులు నెహ్రూను కలుసుకొన్నారు. వీరు ఆక్రితం రోజుననే కాంగ్రెసులో చేరుతామని ప్రకటించారు.

సిక్ సమితీ, సిక్ యువకసమితులతరపున కూడ ప్రతినిధివర్గాలు నెహ్రూనుకలుసుకొని సిక్కురాజకీయాలను చర్చించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌తో బుజాలు కలిపి పనిచేయడానికి సిక్కులు ఇష్టపడినట్లు తెలుస్తున్నది.

లాహోర్ నుంచి వెళ్లిపోయే ముందు పండిత నెహ్రూ నగరానికి 6 మైళ్ల దూరంలో ఉన్న 'మోడల్ టౌన్' వెళ్లి బాబాకరక్ సింగ్‌ను కలుసుకొన్నాడు. బాబాకరక్ సింగ్ అత్యంత అనురాగంతో నెహ్రూను ఆలింగనం చేసుకొని ఖద్దరు దారాన్ని ఆయనమెడలో వేశాడు.

సాయంత్రం నెహ్రూ అమృతసరం వెళ్లి జాలియాన్‌వాలా పెద్దసభలో ఉపన్యసించాడు. తర్వాత ఫ్రంటియర్ మెయిలులో ఢిల్లీ వెళ్లాడు.

జపాన్ ఆక్రమణ

1 వ పేజీ తరువాయి

పసిఫిక్‌లోని వివిధదీవులలో జపాన్ సైనిక అధికారులు అమెరికన్ ఉద్యోగులకు లొంగిపోతూ ఉన్నారు. పోరాటం అనేదీ ఎక్కడా సాగడములేదు. ఆటల్, ట్రక్ మొదలైన దీవులలోని జపాన్ సైనికులు టోకియో ఉత్తరువులను నిరీక్షించుచున్నారు.

సోవియట్ నౌకలు పోర్టు ఆర్థర్‌ను ప్రవేశించినట్లు న్యూయార్క్ రేడియో ప్రకటించింది. ఇండోచైనాలో దాసోహ కార్యక్రమం సెప్టెంబరు మొదటివారములో జరుగును.

కాని ఆస్ట్రేలియన్ రంగములంగు దాసోహ సంభాషణలలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలుస్తూఉన్నది.

అమెరికా, చైనా సైనికదళములు పాంఘైరంగములో నిన్నటే ప్రవేశించినవి. పెనాంగ్‌లోని జపాన్ నౌకాదళములు మిత్ర నౌకాదళమును నిరీక్షించుచున్నవి.

'మలయా పులి' అని పేరు పొందిన జనరల్ యామషీటా; బటావియాలోని అమెరికన్ సేనానికి తాను దాసోహమన సిద్ధముగా ఉన్నానని తెలియచేసినాడు. ఈయనను పట్టుకోవాలని మిత్ర సేనానులు మహాతంటాలు పడినారు.

మలేలో ప్రథమ విజయమును సాధించిన ఇరవు జపాన్‌లో జాతీయవీరుడుగా పరిగణింపబడుతూ ఉన్నాడు.

చైనా సైనికోద్యోగులు 160 మంది నాన్‌కింగ్‌లో దిగినారు. జపాన్ దూత అకిమో ఇమాయ్ వీరిని కలుసుకొనినాడు.

బర్మారంగములోనూ దాసోహ కాండ 27 రాత్రి పూర్తి కాగలదని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెసు విలేఖరి తెలుపుతూ ఉన్నాడు. ఈ దాసోహ పత్రములో ఏ విధమైన షరతులూ ఉండవనీ సెప్టెంబరు 2 న టోకియోలో సంధి పత్రము సంతకమయ్యేవరకూ ఏ విధమైన షరతులు విధించుటకూ మౌంట్ బాటన్‌కు అధికారము లేదనీ ఈ విలేఖరే తెలుపుతూ ఉన్నాడు.

లార్డ్ వేవెల్

1 వ పేజీ తరువాయి

వైస్రాయి ఇక్కడికి వచ్చినందువల్ల భారతదేశ రాజ్యాంగంలో ఏవైనా మార్పు వస్తుందా అని ప్రశ్నిస్తున్నవారు రెండు విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి. సిమ్లా సమావేశానికి పూర్వం వేవెల్ ఇక్కడ జరిపిన సంభాషణలలో ఇప్పటి ప్రధాని అట్లీ, ఈ మంత్రివర్గ సభ్యులే చాలామంది పాల్గొన్నారన్నది మొదటి విషయం. భారతదేశంలోని ప్రముఖ రాజకీయ పక్షాలవారు ఏకీభవించినదే రాజ్యాంగ సంబంధమైన మార్పేమీ జయప్రదం కానేరదన్నది రెండవవిషయం.

కొత్త కార్యవర్గం?

మాంచెస్టర్ గార్డియన్ పత్రిక రాజకీయ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

"ముఖ్యంగా కొత్తతాత్కాలిక కార్యవర్గ స్థాపన విషయమై లార్డు వేవెల్ బ్రిటిషు ప్రభుత్వంతో సంప్రతిస్తానని తెలుస్తున్నది."



ఆం. రా. కాంగ్రెసుకమిటీ కార్యదర్శి కళా వెంకట్రావుగారు

కాంగ్రెసు డిటినియ్యులు అందరి విడుదల

కళా వెంకట్రావు

మరి 20 మంది

మదరాసు, ఆగస్టు 28: కళా వెంకట రావుగారు, (ఆ. రా. కాంగ్రెసు సంఘ కార్యదర్శి) మరి 20 మంది డిటినియులను విడుదల చేయుచు ప్రభుత్వంవారు నిన్న ఉత్తరువులు వేటూరు జెయిలునకు పంపిరి. ఇంక జెయిలులో ఫార్వర్డుబ్లాకు తదితరులు సుమారు 20 మంది ఉంటారుగాని, కాంగ్రెసువారు నిర్బంధమునందు లేరు.

నేడు విడుదలయినవారు:—

శ్రీ కళా వెంకట్రావుగారు, ఆర్. ఆర్. దళవాయి, బొలచంద్ర విష్ణు ఆప్టే, వి. వెంకట్రావు ఆర్. కుప్పుస్వామి, ఎ. మ. ఇస్మేలు, అన్నాప్రగడ కామేశ్వరరావు, కె. సంపతుకుమారాచారి, ఎస్. పరమస్వామి పిళ్లై, ఎ. ఎస్. విశ్వనాథము, పి. సంగులి తేవరు, ఎస్. జి. కృష్ణమూర్తి, పి. దొరస్వామినాడరు, కె. టి. కోసరామనాడరు, ఎం. లక్ష్మణనాడరు, ఎస్. ఆర్. నటరాజనాడరు, ఎ. తంగవేలునాడరు, సిల్లా రాజులురెడ్డి, గొతు లచ్చన్నమంగళం పొన్నంబలంగాట్లు. మేఘనాథనాడరు గారి డిటెన్షను ఉత్తరువు రద్దుచేయబడెను.

ఫార్వర్డుబ్లాకు చెందినవారి విడుదల గూర్చిగూడ ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

చుంగ్ కింగ్‌తో రాజీకి కమ్యూనిస్టుల సంసిద్ధత

లండన్, ఆగస్టు 27: చాంగ్ కైషేక్ ప్రభుత్వముతో రాజీపడుటకు చైనా కమ్యూనిస్టు ప్రభుత్వము సిద్ధముగా ఉన్నదని యెనాన్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది. ప్రజాసత్తాక సంకీర్ణ ప్రభుత్వమును ఏర్పాటు చేయవలసినదని కమ్యూనిస్టు ప్రభుత్వము ఒకసూచన చేసినది. యెనాన్ ప్రభుత్వము వెల్లడించిన ప్రకటనలో ఆరు అంశములు ఉన్నవి. శాంతిని సాధించుటకూ, అంతర్యుద్ధమును నివారించుటకూ ప్రజా ప్రాతినిధ్యముగల ప్రభుత్వమును ఏర్పాటు చేయవలెననీ వాక్ స్వాతంత్ర్యము పత్రికా స్వాతంత్ర్యమూ ఏర్పాటుచేస్తూ సంఘములనిర్మాణమూ, సభల ఏర్పాటు మొదలైన కార్యక్రమములపైగల ఆటంకములను రద్దుచేసి, అన్నిపక్షములూ చట్టసమ్మతమైనవని గుర్తించవలెననీ, యుద్ధానంతర సమస్యలను, రాజ్యాంగవిధానమును నిర్ణయించుట, జాతీయ శాసనసభను ఏర్పరచుట మొదలైన విషయముల చర్చించుటకు సర్వపక్ష సమావేశమును ఏర్పాటు చేయవలెననీ ఈ ప్రకటనయంశములు సూచించుచున్నవి.

సన్‌యట్‌సెన్ నిర్వహించిన మూడు సూత్రములను సాధించుటకు కమ్యూనిస్టు పార్టీ ఏవర్గముతో చైనా సహకరించుటకు సిద్ధముగా ఉన్నట్లు ఈ ప్రకటన స్పష్టము చేసినది.

జపాన్‌వారి సైన్యంలో చేరిన భారతసైనికోద్యోగులు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 27: జపాన్‌వారి బలవంతింపుమీద వారు ఏర్పాటు చేసిన సైన్యంలో చేరిన భారత సైనికోద్యోగులను కనికరించవలసినదని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

అట్లాకాక స్వయంగా జపాన్‌వారి పక్షాన చేరి అంతకుముందు తమ సరసను పోరాడినవారిపై కత్తిగట్టినవారిని మాత్రం మిలిటరీ కోర్టులలో విచారించడానికి నిశ్చయించింది.

'జపాన్‌వారు ఏర్పాటుచేసిన భారత సైన్యంలో మొదటివర్గానికి చెందినవారే ఎక్కువమంది ఉన్నారట. రెండవవర్గానికి చెందినవారిని మాత్రం విచారింపక తప్పదనీ, ఐతే ఆ విచారణ రహస్యంగా జరగదనీ, వారు తమతరపున వకీళ్ళనుకూడా పెట్టుకోవచ్చునీ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ రెండువర్గాలకూ చెందకుండా ఉన్నవారుకూడా ఇంకా చాలామంది ఉన్నారనీ ఏ క్షణంలోకి కష్టాలో తేలే వరకూ వారిని మిలిటరీ కస్టడీలో ఉంచుతామనికూడా ప్రభుత్వంప్రకటించింది.

అధికలాభాల నిరోధక చట్టం

త్వరలో రద్దు కావచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: అధికలాభాలు, వస్తువులబాటి ఉంచుటను నిరోధించు ఇండియాప్రభుత్వ ఆర్డినెన్సు త్వరలో రద్దు కావచ్చునని తెలుస్తు ఉన్నది. ఆ ఆర్డినెన్సును అమలుజరుపు ప్రభుత్వశాఖ విచ్ఛిత్తితో ఈచట్టము రద్దుఅవుతుంది. అయితే ఈ శాఖకు చెందిన ఉద్యోగులను అందర్నీ తొలగించుటకు మరో మూడు మాసాలు పట్టవచ్చును. ఈఆర్డినెన్సు దీనిని అమలు జరుపుటకు ఏర్పడినశాఖకూడా ఎంతో 'సేవ'చేసినది. న్యాయమైనధరలకు, సామాన్య ప్రజలు, జీవితావసరములు కొనుక్కోవడానికి వీలుకలిగించినది.

పోరాటము ముగిసినందునా, హైదరీ రాయబారము ఫలించినందునా, ప్రజాదినోగ సామాగ్రి అదనముగా వచ్చే అవకాశము ఏర్పడినది. ఇంతవరకూ రహస్యముగా బాచిఉంచిన సరుకు కూడా క్రమముగా మార్కెటులోకి వచ్చివేస్తున్నది. ఈ విధముగా సరుకు నిలవవేయడమూ, అక్రమలాభాలను పొందడమూ క్రమంగా తగ్గిపోతూ ఉన్నందున ఆర్డినెన్సు అవసరము తీరిపోయినట్లు అధికారులు భావించుచున్నారు.

ధారాళంగా దొరకని వస్తువుల విషయములో మాత్రము కంట్రోలు ఉత్తరువులు లాభాలనిరోధక ఆర్డినెన్సు మరికొంత కాలము అమలులో ఉంటుంది. వీటి విషయమై ప్రభుత్వమువారు త్వరలోనే ఒక ప్రకటన చేయవచ్చును.

బట్టలు, ఇత్తడి సామాను, ఔషధాలు, చెప్పులు వగైరా అవసర సామాగ్రి కంట్రోలు ఇప్పటి లాగానే ఉండవచ్చు.

న్యూస్ ప్రింట్ కంట్రోలు విషయం వచ్చే 14 న జరుగు న్యూస్‌ప్రింట్ అడ్వైజరీ కమిటీ మీటింగ్‌లో చర్చించుతారు. అధికారులు మాత్రం కోటాలను ఇంకా వృద్ధి చేయడానికి అంగీకరించారు కాని కంట్రోలును పూర్తిగా తీసివేయడానికి వొప్పుకోవడము లేదు.

కమ్యూనిస్టులు - కాంగ్రెస్

లాహోర్, ఆగస్టు 27: రెండు రోజుల క్రితం బాబాపు రెండువేలమంది కాంగ్రెస్ సేవకులకు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టుల విషయములో కాంగ్రెస్ వైఖరిని ఇలా స్పష్టీకరించినారు.

"మూడువారాలలో కాంగ్రెస్ కార్యవర్గం సమావేశము కాబోతూఉన్నది. కాంగ్రెస్ కార్యవర్గానికి కమ్యూనిస్టులను తీసుకొనరాదు."

మొదట చేర్చుకోవచ్చును అని పొరపాటున పంపబడిందని అసోసియేటెడ్ ప్రెస్ వైఖరిగా సవరణను పంపినది.

కాంగ్రెస్‌కమిటీపునర్నిర్మాణం

పంజాబ్ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇఫ్టీకరుద్దీన్‌గారు రాజీనామా ఇచ్చినందున కమిటీయే రద్దుఅయిందనీ, తిరిగి కొత్తకమిటీని ఏర్పాటు చేసుకోమని సలహా ఇస్తూ పంజాబ్ కాంగ్రెసువారులకు నెహ్రూ ఇలా సలహాఇచ్చినారు. "1942 కాంగ్రెస్ తీర్మానమును ఆమోదించనట్ట

MACHINERY FOR SALE

60/65 HP Tangees Woodrefuse Charcoal Gas Engine, 6-M Ruston 'M' Class 26/28 BHP, 20/22 Chain Crossly cold starting.

Apply to:—
S. DORAISAMY, & SONS,
Palakarai, Trichinopoly.

ప్రకటన

ప॥గోదావరి, ఏలూరు తా॥ పూళ్ల పలివెల రామచంద్రునకు, పూళ్లలోని య 2-72 సెంట్ల శేరీ దక్షిణ భూమి (రివిజన్ సర్వే నెం 201/1, 201/3)ద్లలో హక్కులేదు.

కే. వెంకట్రావు, 27-8-45.

నోటీసు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
E.P. 167/45 తిరుపత్తూరు O.S. 309/31
వాది. మొట్టాకో అనే వెంకటప్ప.
ప్రతివాది: H. R. శ్రీనివాసరావు.

ఈ వ్యాజ్యము డిక్రి అములు నెర వేర్చుటకై మనవు వాది వేసివున్నాడు. వాయిదా 5-9-45 తేది. ఆక్షేపణ లున్న యెడల చిత్తూరు డి॥ ము॥ కోర్టులో పగలు 11 గంటలకు 5-9-45 తేదిన తెల్పుకునేది.

ఐ. శేషగిరిరావు, క్లీడరు.

సవరణ

ఆంధ్రపత్రికలో ఈనెల 22, 23, 25 తేదీలయందు ప్రచురింపబడిన, అగ్రికల్చరల్ ఫీల్డుమెన్, డెమాన్‌స్ట్రేషన్ మాస్ట్రీల జాయినింగు గురించిన ప్రకటన సందర్భమున, దరఖాస్తులు తీసికొను ఆఖరు తేది 1-9-1945 అని చదువుకొనవలెను. లోగడ ప్రకటింపబడిన తేది 19-9-1945 సరికాదు.

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఓవర్ చార్జీల ముదరాకు క్లెయిములు.

ఉత్తరప్రత్యుత్తరము లన్నియు దిగువ అడ్రెసుకే వ్రాయవలెను.

సూపరింటెండెంటు,
రేట్సు & డెవలప్ మెంటు (రీఫండ్సు)
బి. ఎన్. రైల్వే హౌస్,
కిద్దర్ పూర్, కలకత్తా.

అడ్రెసు సరిగా వ్రాయకపోతే అనవసరముగా కాలహరణము అవుతుంది.

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో లైన్ పిల్సు" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో దక్కపరచును. వెల రు 5/8 "మెన్సో లైన్ స్పెషల్" ఋతుస్రావమును వెంటనే తెరుచు శక్తిగలది. వెల రు. 12/4/- గ్యారంటీ. "గర్భనిరోధమునకు సంపా" 5 సం॥ తొట్కాలిక గర్భ నిరోధమునకు గ్యారంటీ. వెల రు 5/4 దీర్ఘకాల గర్భనిరోధ మునకు రు 10/4/- ఏటివలన గుణములేదని నిరూపించు వారికి రూ. 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SIGHA (A. P. M.)
GAWALMANDI, LAHORE

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

విజయ సింధూరము
రిజిష్టరు
స్త్రీలచిప్పిరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు-ఏలూరు.

రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ

చిత్తూరులో సి.ఆర్. రెడ్డిగారి అధ్యక్షతన సమావేశము

చిత్తూరు, ఆగస్టు 26: శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతన ఇక్కడి బంగారీ జుమీన్‌దారు మిషన్ స్కూలు హాలులో రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ యీ ఉదయం 9 గం. మొదలైనది. గ్రామోద్యోగి సంఘ ప్రతినిధులు, గ్రామోద్యోగులు పలువురు సభకు వచ్చారు.

ప్రార్థనానంతరము ఆహ్వానసంఘాధ్యక్షుడు కిట్టిరెడ్డిగారు స్వాగత వాక్యాలు చెప్పి సంఘ శ్రేయస్సుకు కొన్ని సూచనలు చేశారు.

జి. గురవప్ప నాయుడుగారు సభను ప్రారంభిస్తూ ప్రభుత్వానికి గ్రామోద్యోగులే ఆధారం కనుక వారిని సరిగా ఆదరించవలెనన్నారు.

రామలింగారెడ్డిగారు అధ్యక్షోపన్యాసంచేస్తూ గ్రామోద్యోగులకును, వారిపై అధికారులకును అన్యోన్యత ఉండవలెనన్నారు. అధికారులు సాదరంగా గౌరవంతో మెలగవలెనని సలహా చేశారు. గ్రామోద్యోగులు పారంపర్య హక్కు విడువరాదు; రాజకీయాలలో పాల్గొనరాదు, ప్రభుత్వంవారు వారల జీతాలు, కరువుబత్తాలు హెచ్చించి ప్రయాణ ఖర్చులు ఇవ్వవలెనని ఉపన్యాసక్రమంలో రెడ్డిగారు సూచించారు.

తీర్మానాలు

సభవారు ఈతీర్మానాలుచేయడమైనది. గ్రామోద్యోగులను పై అధికారులు పిలచినప్పుడు దినబత్తెము రోజుకు రు 2 లు వంతునను, ప్రయాణ ఖర్చు రైలువసతి యుండిన ఇంటరు క్లాసు చార్జీ, రైలు వసతిలేనిచోట మైలుకు రెండు అణాలు వంతునను యియ్యవలెను.

గ్రామములలో వచ్చు ఆదాయములో కొంత పైకమును గ్రామాధికారుల వద్ద నప్పగించి గ్రామాభివృద్ధికి చేయవలసిన ఖర్చులకు వినియోగపడునట్లు మూలధనముగా నుంచవలెను.

కరణములకు, గ్రామమున సబులకున్ను జీతము, కరువుత్తములనిచ్చు విషయమై భేదాభిప్రాయమును జూపుటనుగూర్చి అసమ్మతి తెలుపుతూ సర్కారు ఉద్యోగస్థులకువలె గ్రామాధికారులకున్ను 1945 సం॥ జనవరి నుంచి అలవెన్సుల నిచ్చునట్లు సభవారు కోరారు. మరి కొన్ని తీర్మానములు చేశారు. వందనోపచారములతో సభ పూర్తికాబడినది.

రా. డె. పార్టీ ఎన్నికల సంరంభం

ఆంధ్ర రా. డె. పార్టీ ప్రధానకార్యదర్శి జి. యన్. హరిగారు "వయోజనులందరికీ ఓటింగు హక్కు కలుగజేసినమీదట శాసనసభలకు ఎన్నికలు జరుపుట న్యాయమనీ, అంతవరకూ కేంద్రంలో కనీసపు ప్రజాస్వామ్య విధులప్రకారం ప్రభుత్వం నెలకొల్పుట అవసరమనిన్నీ మొదటినుంచీ మాపార్టీ ఘోషిస్తున్నదని యిలా తెలుపుతున్నారు:

ఈనాడు మాలానా ఆజాద్ గారు ఎన్నికలకుముందే వారిపార్టీ కిమాత్రం అధికారిత్వా కొంతపలుకుబడి కలుగజేయాలని చెబుతున్నారు. ప్రపంచమంతనూ ఫాసిజం ఆవరించబోయే ఆపన్నమయంలో వీరు చేతులుకట్టుకు కూర్చున్నవారే. నడుం బిగించినంతవరకూ మాత్రము ఫాసిజానికి అనుకూలమైన ప్రవర్తనే వెల్లడైనది. ఏది ఎలా ఉన్నా అవసరమైతే మా పార్టీ ఎన్నికలలో పాల్గొని తీరుకుంది.

శివలింగం: నాగుబాము

దిగంబర సుబ్రహ్మణ్యేశ్వరావధూత గారు ఇలా తెలుపుతున్నారు:—కణుపతాలూకా దువ్వలోని నాగేశ్వరస్వామి గుడి శివలింగం సుమారు 15 అంగుళాల ఎత్తుంది. వారంరోజుల నుంచీ శివలింగం ఉదయానికి 5 అడుగుల ఎత్తు పెరుగుతూన్నది. 5 తలల సర్పం చుట్టుకొని ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటలు అయ్యేసరికి సర్పం అదృశ్యం అవుతూన్నది. శివలింగం యథాప్రకారం అవుతూన్నది. అర్పకుడు అలవాటై యథావిధిగా అర్చనలూ నైవేద్యమూ చేస్తూన్నాడు. ప్రజలు వచ్చి చూచిపోతూన్నారు.

హొసపేట

జి. యన్. అరంజేలుగారి మృతికి సంతాపసభ దివ్యజ్ఞాన సమాజమందిరంలో 17న జరిగినది.

హిందూ దేవాదాయబోర్డు కమిషనరు బి. వి. కృష్ణరావుగారు వచ్చి ఈప్రాంత దేవాలయాలు చూచారు. 18న స్థానిక కర్ణాట యువసమితివారిసభలో విజయనగర సామ్రాజ్యగతవైభవమునగురించి తెలుగులో ఉపన్యసించి మరునాడు [illegible]

బోసు నిర్యాణము

ఆంధ్రదేశములో హరితాళములు

బెజవాడ, ఆగస్టు 27: క్రీస్తుశేషులను సుభాష్‌చంద్రబోసుగారియెడల గౌరవము సూచించుటకుగాను హరితాళములు జరిగినట్లు, దుకాణములు మూసివేయబడినట్లు వివిధ ఆంధ్రజిల్లాలనుండియు, చీరాల, ఏలూరు, బందరు, రాజమహేంద్రవరము మున్నగు పట్టణములనుండియు వార్తలు వచ్చినవి. (అ. ప్రె.)

గుంటూరు

పత్రికల ద్వారా యీ దుర్వార్త తెలియగానే ఏలూరు బజారులోని దుకాణాలన్నీ 25 న మూసివేశారు. 26 న అరండల్ పేట బ్రాడీపేటల బజారులో దుకాణాలు, కాఫీహోటళ్లు మూసివేశారు.

పందిళ్లపల్లి

చీరాల, ఆగస్టు 25: ఈ సమీప గ్రామం పందిళ్లపల్లిలో కొట్లు మూసివేసి హర్తాళ్ చేశారు.

గుడ్లవల్లేరు

గుడివల్లేరు లాపువద్ద 25 న కొట్లన్నీ మూసివేశారు. పామిరెడ్డి సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో బొక్కా చలపతి, కోట రంగారావుగారలు బోసుగారిని గురించి ఉపన్యసించారు.

మంగళగిరి

బోసుగారి మృతికి విచార సూచకంగా గాంధీ చౌకులోని జాతీయ పతాకం సగందించారు. కొట్లన్నీ మూసివేశారు. సాయంత్రం పట్న కాంగ్రెసు కమిటీవారు ఎం. ఆర్. ఆరాధ్యగారి అధ్యక్షతన చేసినసభలో కాళంగి వెంకటరత్నం, దామర్ల రమాకాంతరావు, తాడిపత్రి శ్రీ కంఠంగారలు బోసుగారి గుణగణాలను ప్రశంసించారు.

నూజివీడు

బజారులోని కొట్లన్నీ 24 న మూసివేశారు. పట్నమంతా దుఃఖంలో మునిగినది. తాడినాడ ప్రకాశరావుగారు దేశగౌరవ సుభాశ్చంద్రుని క్రతువులు యథావిధిగా జరుప సంకల్పించారు.

చిత్తూరు

మాదభూషి అనంత శయనంగారి అధ్యక్షతన 25 న జరిగిన సభలో బోసుగారిని గూర్చి రామకృష్ణరాజుగారు కె. వరదాచార్యులుగారు చెప్పారు.

బోసుగారి అనుచరుల నందరను విడిచి వేయాలని ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

బందరు

బందరు, ఆగస్టు 26: కీ. శే. సుభాష్ చంద్రబోసుగారి జ్ఞాపకార్థము నేడు బందరులో మార్కెట్లన్నియు మూసివేయబడెను. (అ. ప్రె.)

అనంతపురం

విద్యార్థి కాంగ్రెసువారు 25 సాయంత్రం పప్పూరి రామాచార్యులవారి అధ్యక్షతన సంస్మరణ సభచేశారు. రామకృష్ణారెడ్డి, అశ్వత్థప్ప, సూర్యనారాయణరావుగార్లు ఉపన్యసించారు. పరామర్శ తీర్మానం చేశారు.

టి. చుండుపల్లి

గ్రామసంఘ సభ్యులు, జనసామాన్యము డా॥ హెచ్. యన్. సింహగారి అధ్యక్షతన సాంత్వన సభచేశారు. విచార సూచకంగా నల్లపతాకం నెలకొల్పారు.

పత్తికొండ

చంద్రమౌళిగారి అధ్యక్షతన స్మారక సభ జరిగినది. సభవారు బోసుగారి మృతికి దుఃఖం తెలిపారు. శరచ్చంద్రబోసుగారిని విడుదలనీ, వారి కుటుంబ ఆస్తులను వాపసుయివ్వాలనీ ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

మదనపల్లి

ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతన 26 న జరిగిన సభలో బెజవాడ గోపాలరెడ్డి, టి. యన్. రామకృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి, అమ్ముస్వామినాథన్, క. రామసుబ్బమ్మగారలు బోసుగారిని స్మరిస్తూ ఉపన్యసించారు.

బి సెంటుహాలులో 27 న జరిగినసభలో బి. ఆర్. కపూర్, అమ్ముస్వామినాథన్ గారలు ఉపన్యసించారు.

బెంగుళూరు

అఖిలభారత విద్యోదయ సభవారు 26 న చేసిన స్మారకసభలో పి. హెచ్. జగదీశచంద్రరాయలవారు బోసుగారిని స్మరించారు.

మద్రాసు రిక్షా కార్మికుల యూనియన్

పై యూనియన్ యొక్క జనరలు బాడీ సమావేశము 26-8-45 న జరిగి కార్మికుల కష్టాలు పోలీసు కమిషనరుకు మెమోరాండము ద్వారా తెలియజేయుటకున్నూ, చర్చించుటకున్నూ, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, లీగలు ఆడ్వైజరు నింజమూరి రంగాచార్యులుగారినికోరడమైనది.

కార్యనిర్వాహక వర్గ ఎన్నికలు జరుపుటకు 2-9-45 ఆదివారము జనరల్ బాడీ [illegible]

ఉత్కళంలో వచ్చే ఎన్నికలు

అంధ్రులకు ప్రాతినిధ్యం కావాలి

పులిపాక సూర్యప్రకాశరావుగారు ఇలా వ్రాస్తున్నారు:—

1946 సం॥ మార్చి ఆఖరుకు శాసనసభల ఎన్నికలు జరుగునని అన్నిరాష్ట్రాలలోను, కేంద్రమందును ప్రజాప్రభుత్వం ఏర్పరుపబడుతుందని ఢిల్లీనుండి వార్త వచ్చింది.

ఈ సందర్భములో అందరు ముఖ్యముగా ఆలోచించవలసిన అంశములు చాలా గలవు. కాంగ్రెసు శాసనసభలలో ప్రవేశించిన తరువాత సభ్యులబాధ్యతలు చాలా పెద్దవి. ఒరిస్సాలోని కోరాపుట్టి, బరంపురం ప్రాంతాలలో ఆంధ్రులవిషయము బొత్తిగా ఎవ్వరికి జ్ఞాపకము రాలేదు. ఈ ప్రాంతములలోని ఆంధ్రులు పడుచున్న బాధలు విచారించుటకు కాంగ్రెసువారు ఒక ఉపసంఘమును ఏర్పాటుచేయవలసి ఉండెను. ఉద్యోగముల విషయములోను, విద్యావిషయములలోను, స్థానిక సంస్థలలోను ఆంధ్రుల ఆగచాట్లు నాటినాటికి మితిమీరుచున్నవి. కాబట్టి వచ్చే ఎన్నిక కాంగ్రెసుపార్లమెంటరీబోర్డువారు, ఉభయ రాష్ట్రీయసాయకులు ఈ అంశములను మరువకూడదు. కోరాపుట్టి, గంజాముజిల్లాలలోగల శాసనసభ్యులలో ఈపర్యాయము ఆంధ్రులకు స్థానమీయవలయును. ఆంధ్రులకు ఉత్కళులకు సమష్టిగాఉన్న ప్రాంతాలలో కాంగ్రెసు అభ్యర్థులను నియమించినప్పుడు నాయకులు బాగుగా యోచించి ఉభయరాష్ట్రకాంగ్రెసు మెంబర్లను జనాభాకు తగినట్లుగా నియమించాలి. కోరాపుట్టిజిల్లాలోని మూడు స్థానాలలో నొక్కస్థానము తప్పక ఆంధ్రునికి యిచ్చి తీరాలి. ఆ ఒక్కసభ్యుడు ఒరిస్సా ఎసెంబ్లీలో ఆంధ్రుల మంచిచెడ్డలను చూచుటకు బద్ధకంకణుడై యుండాలి.

ఈ విధంగా ఒక్క ఆంధ్ర ఉత్కళ రాష్ట్రాలమధ్య జిల్లాలలోనే గాక, అన్ని ప్రాంతాలలోను ప్రతిరాష్ట్రమునకు మధ్యనుండు సమష్టిప్రాంతాలలో కాంగ్రెసువారు ఈఫక్కిని అవలంబించవలసివున్నది. ఇట్లు చేయుటవలన మైనారిటీలకు సరుపాయములు జరుగగలవు.

కడప ఖూనీ నేరము

ముగ్గురికి ఉరిశిక్ష

కడప, ఆగస్టు 26: ఈ జనవరి 25 న కరీంసాహెబు అనువానిని ఆలీబుకస్ సాహెబున్ను, (వానికొడుకులు) బుడన్ సాహెబు, మహబూబ్ సాహెబు అనే వారలున్ను, మరియిద్దరున్ను హత్యగావించినారనే నేరం జిల్లా సెషన్స్‌జడ్జి ఎం. ఎ. ఆజమ్‌గారు విచారించి తండ్రికిని, ఇద్దరు కుమారులకును ఉరిశిక్ష వేశారు. మిగిలిన యిద్దరును నిర్దోషులని భావించి విడిచారు.

కొండపల్లి

తాలూకా కాంగ్రెసు సమితి అధ్యక్షులు సుంకర సుబ్బారావుగారు ఈ 7 వ తేదీనుంచీ 20 దాకా సంచారము చేశారు. ఈ యీ గ్రామాలలో కాంగ్రెసు సమితులను యేర్పాటు చేశారు.

గుంటుపల్లి: అధ్యక్షులు వెరుగూరు ప్రకాశరావుగారు, ఘనసూరు వెంకట సుబ్బారావుగారు కార్యదర్శి.

ఇబ్రహింపట్నం: కోగంటి నరసింహారావుగారు అధ్యక్షులు, కనుమూరు వెంకటేశ్వరరావుగారు కార్యదర్శి.

మూలపాడు: నిమ్మగడ్డ వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షుడు, కపిలవాయి సీతారామశాస్త్రిగారు కార్యదర్శి.

జూపూడి: కోయ నరసింహస్వామిగారు అధ్యక్షుడు, చేతరాజుపల్లి భిక్షాలుగారు కార్యదర్శి.

గడ్డమణుగు: కొండూరు దేశు రామిరెడ్డిగారు అధ్యక్షులు, దర్గుమల్లి మధుసూదనరావుగారు కార్యదర్శి.

మాధవరం: మునగపాడు రావుమని వెంకటరామారావుగారు అధ్యక్షుడు, బామెర జగన్నాథరావుగారు కార్యదర్శి,

సున్నంపాడు తెల్లదేవరపాడు: కాశీనాథుని మల్లికార్జునరావుగారుఅధ్యక్షుడు, దేశం చినరామిరెడ్డిగారు కార్యదర్శి,

వెలగవేరు: పాములపాటి హనుమంతరావుగారు అధ్యక్షుడు, బూరుగుల వెంకట కామమూర్తిగారు కార్యదర్శి,

కొండపల్లి: కపిలవాయి శాస్త్రుల్లుగారు అధ్యక్షుడు, సంకా నిత్యానందంగారు కార్యదర్శి,

సుంకర సుబ్బారావుగారి అధ్యక్షతన ఈ 21 న ఫిర్కా కాంగ్రెసుసమితి సమావేశం జరిగింది. కొంది కోటేశ్వరరావుగారు మాట్లాడారు. ఫిర్కా కాం. సమితికి శనగపరపు సుబ్బయ్యగారు అధ్యక్షులుగా కోగంటి జగన్నాథరావుగారు కార్యదర్శిగా [illegible]

కడపలో కంట్రోలు

ఏడాది వరకును ఉండును

కడప, ఆగస్టు, 26: ధాన్యనేకరణ, బట్వాడా కంట్రోలు ఆజ్ఞలను ఇప్పుడే తీసివేస్తే వడ్లకు ధరలు విపరీతంగా పెరుగునని జిల్లా ఆహారసంఘ సభ్యులందరు కలెక్టరు అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశములో కొంత చర్చించినమీదట ఏకాభిప్రాయము తెలిపారు. ఇప్పటి కంట్రోళ్లు ఒక్క సంవత్సరం వరకును ఉంచుటకు తీర్మానించారు. చక్కెర పరిస్థితి ప్రయత్నం జరుగుతున్నదని కలెక్టరు తెలిపాడు. ఎరువునిమిత్తం గానుగచెక్క విస్తారం త్వరలోనే వస్తుందని, రైతులకు సరఫరా అవుతుందని జిల్లా వ్యవసాయాధికారి తెలిపాడు.

మెట్టధాన్యాలకు న్యాయమయిన ధరలు నిర్ణయించాలి

ఆత్మకూరుతాలూకా రైతుసంఘ వార్షికోత్సవం నాపూరులో ఈ 11 న పిండ్లూరి వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. మెట్టధాన్యాలకు న్యాయమయిన ధరలు నిర్ణయించాలి. వ్యవసాయ పనిముట్లు విరివిగా సప్లయిచేయాలి. మిల్లు సజ్జలు విరివిగా సప్లయిచేస్తూ, నేతసజ్జలకు ధరలు కంట్రోలుచేయాలి. ఆత్మకూరులో హైస్కూలును స్థాపించాలి అని తీర్మానించారు. పండ్లూరి వెంకటసుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా, యం. శంకరయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

హిందీ మహావిద్యాలయ ప్రారంభోత్సవం

బెజవాడ, ఆగస్టు 26: నిన్న శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారి అధ్యక్షతన శ్రీ నాగేశ్వరరాయ హిందీభవనంలో బెజవాడ హిందీమహావిద్యాలయ ప్రారంభోత్సవం జరిగినది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు విద్యాలయమును ప్రారంభించిరి.

కాకా కలేల్కర్, ఆశాదేవి, గొల్లపూడి సీతారామశాస్త్రి, పురుషోత్తమదాస్ టాండన్, అవధనందన్, చంద్రహాసన్ గార్ల సందేశములు చదువబడెను.

సంఘకార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు విద్యాలయ పరిచయము నిచ్చిన పిమ్మట శ్రీ వెంకటప్పయ్యపంతులుగారు హిందుస్తానీలో మాట్లాడుచు, హిందీ మహాత్ముని నిర్మాణ కార్యక్రమ అంశములలో ముఖ్యమనియు, అది మనభావ దాస్యమునకు ముక్తిమార్గమనియు అట్టి ప్రచారమునకు వలసిన యోగ్య ప్రచారకులను తయారుచేయుటకై ఈ విద్యాలయము ఏర్పడినదనియు, దక్షిణ హిందుస్తానమున కంతకును యిదియొక్కటే విద్యాలయమనియు, దీని అభివృద్ధి మన ప్రోత్సాహము ననుసరించి యుండునని యు చెప్పిరి.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు హిందుస్తానీలో మాట్లాడుచు, కొద్ది నెలలలోనే కాంగ్రెస్ పరిపాలన రానున్నదనియు, అప్పుడు నిర్మాణ కార్యక్రమాంశములకు మాత్రమే ప్రాధాన్యత ఈయబడుననియు, చెప్పిరి. త్వరలోనే అన్నిప్రాంతాలలోను హిందీ నిర్బంధముగా ప్రవేశపెట్టబడుననిరి. ముందు ముందు మాతృభాష, రాష్ట్రభాషలకు మాత్రమే ప్రాధాన్యత యుండుననిరి.

పిమ్మట వేమూరి ఆంజనేయశర్మగారు విద్యాలయ దినచర్యను వివరించిరి. శ్రీ చిటూరి లక్ష్మీనారాయణ శర్మగారు, శ్రీ పండిత రామానందశర్మగారు, (పిన్నిపాల్) సాహిత్య రత్న ఆరికపూడి రాఘవేంద్రరావుగార్లు మాట్లాడిన పిమ్మట వందనములతో సభ ముగిసినది.

గుంటూరు

సిద్ధార్థక్షత్రుని కోమలాంగమ్మగారి ధర్మశాలలో ఆంధ్రకళావంతుల విద్యాసంఘ సర్వ సమావేశము చదలవాడ కోటయ్యగారి అధ్యక్షతన జరిగినది. సంఘాదాయమునుంచి రు 527 లు బీద బాలబాలికల విద్యాభివృద్ధి నిమిత్తం మంజూరుచేశారు.

తెనాలి

పండ్లకోటలవారు కొమ్మూరు కాశీ విశ్వనాథంగారి అధ్యక్షతన సమావేశమై తమ వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన పాలకొట్లు కాపరస్టులు కె. సుబ్బారావు. డి. వెంకటరావుగార్లకు బంగారుపతకం, పెండికస్సు బహూకరించారు.

మదనుల ఇబ్బందులు

ఆగస్టు — 4-వ పేజీ

(వి. యు. యం.
మ॥ 2-10 చిత్తూరు గోసీమ
సా॥ 5-30 సరోజిని శ్రీదేవి సభ
రా॥ 10-0 ఇ. వి. రాదువంగ
హైస్కూల్ల పిల్లలకు తెలుగుకి-వ పేజీ
సా॥ 6-50: రా॥ 8-45 కాళహ
(వీణ) సా॥ 7-15 అన్. యం
రా॥ 8-0 "జాగు బాగు" తెలుగునాట
మదరాసు 2 ఉ॥ 7-40: మ॥ 2-5,—
7-30 తెలుగులో వార్తలు. సా॥ 7-0 మ॥
నగరి (తెలుగునాటక) 7-45 గోకులాష్టమి.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 ఆ. రాజేశ్వరి (వీణ గాత్రం)
సా॥ 6-0 యం. యన్. షణ్ముగసుందరం
రా॥ 9-0 "మాయరృష్టుడు" తమిళనాటకం.
రా॥ 10-0 రికార్డులు

హామామ్

అందరికొరకూ పెద్దసబ్బు

తక్కువ ధరకి దొరకే పెద్ద సబ్బు అనిపించేటట్టుగా ఆనపచ్చును. సుగంధపూరితమై, సమృద్ధియైన నురుగుతో నుండి, ఈ సబ్బు ధరలు ఎక్కువ అయిపోతూన్న ఈ రోజుల్లో, మంచిరకానికీ, సరిపైన బరువుకీ, తక్కువ ధరకీ పొందిన ప్రఖ్యాతివలన ఇది భారతదేశములో ముఖ్యమైన సబ్బుగా పరిగణింపబడుతూన్నది. స్టాక్స్ ప్రతిచోట దొరకుతాయి.

హమామ్ కొరకు మీ కుడుకాణదారుని అడగండి.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.



క్రియోమాల్

మొండిదగ్గులను కుదుర్చును

సామాన్య శైత్యములకు, బ్రాంకైటీసునకు, ఉల్బణమునకు, కోరింతదగ్గునకు, మరి యితర దగ్గులకు ఈ మందు అమోఘంగా పనిచేయును. ఇది ఇంగ్లీషు ఆయుర్వేద ఔషధులచే తయారుచేయబడి వెంటనే గుణమిచ్చును. మందిడుచిగలదగుటచే చిన్న పిల్లలు ఎగబడిత్రాగెదరు. పైగా ఏమాత్రం అతిక్రమము చెయ్యదు. వెంటనే మీకెమిస్టువద్దనుండి ఒకసీసా కొనండి.

ది కటమాల్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొంబాయి 14.
ఫోను: 61413. టెలిగ్రాములు: కటాలైన్.
బ్రాంచీలు: కలకత్తా, మద్రాసు, కరాచి, ఢిల్లీ, అహమదాబాదు.

CREOMOL
FOR COUGHS & COLDS

CAPSTAN NAVY CUT
MEDIUM STRENGTH
'కాప్స్టన్' సిగరెట్లు కొంటే మంచిది
అవి బాగా మిశ్రమము చేయబడినది.



10 సిగరెట్లు 6 అణాలు

స్థానికముగా గాని రాష్ట్రీయముగా గాని పన్ను వున్నచోట అధికము.

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON

గంటల పథకం 29,1945

పార్థివసం॥ శ్రావణ

1945 సం॥ఆగ్నేపిల్లర్సు "క్రిప్"

యు॥ సు రా 2-(మూడు) పనితనము గలవి రా 9-22 వెడుపుఒడుపు. ఎం.ఎ.ఎస్. బి॥ అష్టవారిచే తయారుచేయబడినది. సు॥ అ gwandas Rajkumar & Co, రా 1 hmi Nivas Famgali No 4, Brandreth Road, Lahore.

అందరికీ పుచితము

ఇండియాకే పెద్ద న్యూ మాడల్

మరియు ఒక బొమ్మల గోడ క్యాలెండరు ఉత్కృష్ట న్యూ గోలు ఆభరణుల సచిత్రమైన క్యాటలాగుతో పుస్తకంగా యివ్వబడును. 4 జతల ఫ్యాన్సీ గాజులు, లాంబాయి స్టైలిష్ ఒక చేతిపుస్తకం, ఒక జత కెవి పోగులు, గొలుసుతో ఒక లాకెటు, యీ సర్వము తీసి వీయకుండు ప్రకటనకు పంపబడును.

HOUSE OF COMMERCE,
(2-150) P. O 345, Lahore.

మనసారదందిని

పసుపు, పసిమి, తెలుపుగల కగలు. పూర్ణపుష్పుడు. పూర్ణకుసుమవ్యాదులకు వ్రేత్రాయువు. అనుపానమునకు కంటిని అత్తదునకో. శెట్టు రు 2-8. పోస్టేజ 0-10-0. ఎ. ఎ. అండ్ కంపెనీ. పెరిదేపి. నెల్లూరుజిల్లా.

సమాసంజీవి

జ్వరము, కాసము, బద్ధకము, మూత్రంపెంట రక్తము పుట్టుట, వెలుపు, యెసుపు, పసిమి కగరోగములు కాలంతను 30 మాత్రలు పీసా 1-8 రు. 2/-

యన్. వి. శాస్త్రి అండు కో,
కుప్పంపురం, పెరిదేపి పోస్టు (రయా)ఒంగోలు.



మీకు కావలసిన వైసు హ్యాండ్లు, పిండి మిషనులు, నీ కాయ మిషనులు, పంపు సెట్లు, వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
సెంబుదాస్ వీధి,
జి. టి. మదరాసు.

కడుపు నొప్పికి గురి గాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు వరకు ఆలసింపక తక్షణమే నివారించుము.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పౌడరు కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా నున్న పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంచిదైనట్టి కడుపులో పలి భాగమును ఉపశమింపచేసి, పూర్తిగా నయము చేయును. (4) జీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన పొడి పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరుకును.

హెచ్చరిక!

దొంగరకపు మందులను కొనకుడు. ప్రతి ప్యాకెట్ మీద నుండు గ్రీన్ మార్కు యున్నూ, ఆలెక్సాండర్ మెక్లీన్ సంతకమును గమనించుడు.

MACLEAN Brand Stomach Powder

Alex. McLean

రైల్వేకార్మికుల దురవస్థ

పనులు తొలగించరాదని గిరిగారి హెచ్చరిక

అఖిలభారత రైల్వేసంఘపు ఫెడరేషను అధ్యక్షులగు వి. వి. గిరిగారు యిట్లు ప్రకటించుచున్నారు.

రైల్వేలకు నిజమైన యజమానులు భారతీయ ప్రజలే. కనుక రైల్వేకార్మికుల స్థితి సోట్లున్నదో వారికి తెలియుటకు మంచిది.

త్వరలో సుమారు 1½ లేక 2 లక్షల రైల్వేకార్మికులను ఉద్యోగంనుండి తొలగించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. మార్చదృష్టి కలిగియున్నదో ప్రభుత్వంవారు 15 సం॥ల క్రిందటనే నియోగులు ధీమా ఏర్పాటు చేయవలసిరి. వారిని తిరిగి ఉద్యోగాలలో నియమించుటగూర్చి ప్రభుత్వం వారాలోచించాలి గాని, వేల కొద్దిని కుటుంబాలను గోడ్డు మీదకు అడుక్కోడానికి పంపరాదు.

ఇండియా ప్రభుత్వంవారు నియమించిన విచారణసంఘంవారు సిఫారసుచేసిన ప్రకారం కరువుభత్యాలు యివ్వవలసింది. జీతాలు బ్రతకడానికి సరిపోవునంతగ కనీసపు తన నియమం ఊండాలని ఫెడరేషనువారు యెన్నడో కోరిరి. ఈవిషయం ఆలస్యం చేయక అధికారులు త్వరగ నిర్ణయించాలి. ఫెడరేషనువారి కోర్కెలన్నింటిని ప్రభుత్వంవారు వెంటనే తీర్చాలి, లేదా అవిసబబవునో కాదో విచారణసంఘం నియమించి, దాని నిర్ణయానికి బద్ధులై యుండాలి. ఈమాత్రం న్యాయం ప్రభుత్వంవారు చేస్తారని ప్రజలాశిస్తారు.

మద్రాసు ఆంధ్రహరిజన మహాసభ

25-8-45 వ తేదీ సాయంకాలము 6 గంటలకు మదరాసు ఖుషీజనసభ హాలులో పై మహాసభయొక్క సర్వసభ్య సమావేశము శ్రీ కొమ్ము రాఘవయ్యగారి అధ్యక్షతను జరిగి ఈ దిగువ తీర్మానములు గావింపబడెను.

1. మదరాసు యావదాంధ్ర హరిజన మహాసభ దేశంలోని సెలలో జరుపుటకు తీర్మానించుచు ఆ మహాసభకు ప్రారంభకులుగా అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీ సెంబరయిన శ్రీ డాక్టరు బి. పట్టాభి సీతారామయ్యగారిని కోరుటకు తీర్మానించిరి.

2. పై సంస్థకు నియమావళిని తయారు చేయుటకుగాను కొమ్ము రాఘవయ్య, నిప్పట్ల రోశయ్యగార్లను నియమించి శ్రీ విజయమారి రంగాచార్యులు, తట్టా వేంకటరాఘవాచార్యులగార్ల సలహాలతో చిత్తు నియమావళిని తయారుచేయవలసినదిగా తీర్మానించారు.

8-9-45 వ తేదీ శనివారమునాడు జనరలుబాడీ సమావేశము జరిపి ఆ సమావేశములో నియమావళిని అంగీకరించి నియమావళి ప్రకారము కార్యనిర్వాహక వర్గమును యెన్నుకొనుటకున్నూ, రాబోవు ఓటర్ల పట్టిలో చదువుకున్న హరిజనుల నందరిని ఓటర్లుగా చేర్చుటకు ప్రయత్నములు చేయుటకున్నూ తీర్మానించుకొనిరి....

డిటెన్యూల ఓటింగుహక్కు

మదరాసు ఆగస్టు 27 : డిటెన్యూలుగ జెయిల్లలోనున్నవారు తమ నియోజకవర్గములందు కనీసం సాలుకి 120 రోజులైన నివాసముండలేదు కనుక వోటరుల జాబితాలో వారిపేర్లను చేర్చుటకు చట్టసమ్మతమను ఆక్షేపణ లుండవచ్చునని, రిజిస్ట్రేషను ఆఫీసరులకు ప్రభుత్వమువారు సూచించిరని తెలియుచున్నది. కాని యితర విధములను అర్హతలుండి, నివాసార్హత జెయిలున్న పూరులోనున్నందున, (వేలూరు) నియోజకవర్గమునందు అర్హతయుండుటకు ఆక్షేపణయుండజేమో అని గూడ సూచింపబడెను.

గవర్నరు అస్వస్థత

మదరాసు గవర్నరుగారుటాంసిల్సువల్ల అస్వస్థులుగా నున్నారు. కనుక కొన్ని సమయము మానుకున్నారు. సెప్టంబరు 1వ తేదీన సేషనలువాక్ గ్రంథు ఆభరణసభకు తప్పక హాజరు కావలచిరి.

జ్యోతి కర్పూరం
పూజకు ఆరతికు శ్రేష్ఠమైనది
JOTHI CAMPHOR Co
No. BALEPET BANGALORE CITY.

ఆస్కా
ప్రపంచ ఖ్యాతి చెందిన కలపరక్షకు రాలు
సెంచురీ వుడ్ ఇండస్ట్రీస్ కంపెనీ,
బెంగుళూరు సిటీ.
సోల్ ఏజంట్లు:
మెస్సర్స్ శ్రీనివాస్ జనరల్ ట్రేడింగ్ కో.,
158, ట్రాడ్వే, మద్రాస్.

చైనా-రష్యా ఒడంబడిక

(1 వ పేజీ తరువాయి)

సోవియట్ రష్యా చైనా దేశాలమధ్య ఒడంబడిక కుదరడం ప్రాచ్యదేశాలలో శాంతి కావాలని కోరేప్రజలందరికీ సంతోషకరమనీ, ప్రపంచ చరిత్రనే మార్చివేసే అత్యంత ప్రధానమైన అంశమనీ, చైనా రాజకీయసమస్యలు పరిష్కారం విషయంలో ఈ ఒడంబడిక చాలా ఉపయోగపడుతుందని చైనా పత్రికలు వ్రాశాయి.

స్నేహ సంబంధాలను దృఢం చేసుకొనేందుకే...

చైనా-రష్యా ఒడంబడికలక్ష్యం ఈ రెండుదేశాలమధ్య కలకాలంగా ఉంటున్న స్నేహసంబంధాలను దృఢం చేసుకోవడమూ, జపాన్ మళ్ళీ దురాక్రమణకు పూనుకోకుండా చేయడమూ - ఇవే నని ప్రావ్దా పత్రిక సంపాదకీయం వ్రాసింది.

ఈ ఒడంబడిక సోవియట్ ప్రజలకు చాలాతృప్తికరంగా ఉంటుందనీ, చైనా రష్యాలకు భౌగోళిక సరిహద్దు సంబంధమే కాక పరస్పర యోగక్షేమాల సంబంధం కూడా ఉన్నదనీ ఆ పత్రిక వ్రాసింది.

పోర్టు ఆర్థర్ భవిష్యత్తును సంబంధించిన షరతును గురించి వ్రాస్తూ, ఇక ఈ రేవు పసిఫిక్‌లో రష్యాకు గల నౌకా పావరాలలో చాలా ప్రధానమైన దౌతుందనీ, చాంగుచువాన్ రైలుమార్గంపై కొత్త పెత్తనం గురించి వ్రాస్తూ ఇది కేవలం వ్యాపారవిషయకమైనదనీ, ఈ ఒడంబడికలన్నీ నాయకత్రయం క్రైమియా సమావేశంలో చేసిన నిర్ణయాలకు అనుగుణంగానే ఉన్నాయనీ ఆ పత్రిక వ్రాసింది.

జపాన్ దురాక్రమణను 30 ఏళ్లు అరికడుతుంది

చైనా-రష్యాలు చేసుకొన్న పరస్పర సహాయ ఒడంబడిక జపాన్ చైనాపైకురాక్రమణ జరపకుండా 30 ఏళ్ళపాటు అరికడుతుందని చైనా శాసనసభాధ్యక్షుడు డా॥ సన్ ఫో అన్నాడు. ఈ విధంగా చైనా పూర్తిగా పునర్నిర్మాణమై, పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రపంచ రాజ్యాలలో తన స్థానాన్ని పొందే అవకాశం ఉంటుందని కూడా ఆతడన్నాడు.

జనరలిస్సిమో చాంగైషేక్ ప్రభుత్వానికే సహాయం చేయడానికి, చైనా ఆంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోక పోవడానికి సోవియటు ప్రభుత్వం సమ్మతించడం చైనాలో ఐకమత్యానికి చాలా తోడ్పడుతుందనీ. ఔటర్ మంగోలియా గత పాతికేళ్ళనుంచీ స్వాతంత్ర్యానికి స్వాతంత్ర్యం అనుభవిస్తోంది కనుక అది స్వతంత్ర రాష్ట్రమని చైనా ప్రభుత్వం సంతరించాలని కూడా ఆతడన్నాడు.

ప్రాచ్యదేశాల విషయమై సోవియట్ రష్యా శ్రద్ధ

సోవియట్ ప్రభుత్వం ప్రాచ్యదేశాలలో రాజకీయంగా, ఆర్థికంగా సంభవించనున్న అద్భుత మార్పులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తోందని, సోవియట్ యూనియన్ ఏర్పడిన తర్వాత ఎన్నడూ లేని ఆశ ఇప్పుడు కనపడుతోందనీ, 40 ఏళ్లుగా జపాన్ సాగించిన దురాక్రమణోద్యం ఇంతటితో ముగిసినట్లేననీ, ఇట్లాగే చైనా ఇతర దేశాలతోకూడా నిక్కచ్చైన ఒడంబడికలు చేసుకొంటే చాలా బాగుంటుందనీ చైనా ఉద్యోగి ఒకడు అన్నాడు.

మిత్రరాజ్యాల సహకార దృక్పథానికి తార్కాణ

రష్యా-చైనాల ఒడంబడికకు దారితీసిన మంతనాలను గురించి అమెరికాకు ఎప్పటికప్పుడు తెలుస్తూనే ఉందనీ, ఈ ఒడంబడిక ఈరెండుదేశాల సంబంధబాంధవ్యాలను దృఢంచేస్తున్నదనీ, యుద్ధసమయంలోనేకాక శాంతి సమయంలోకూడా మిత్రరాజ్యాలు పరస్పర సహకార దృక్పథంతోనే ఉంటాయనేందుకు ఇదితార్కాణగా ఉందనీ అమెరికా రాజ్యాంగకార్యదర్శి జేమ్స్ బైరన్స్ ప్రకటించాడు.

అమెరికారాయబారి దౌత్యం

చైనాలో అమెరికా రాయబారి మేజర్ జనరల్ పాట్రిక్ హర్లీ ఇవ్వాళ యెనాన్ జిల్లాకు. చైనా కమ్యూనిస్టు నాయకుడు మావోత్సేటుంగ్‌నూ, అతని తోటివారినీ వెంటబెట్టుకొని చేపు తిరిగి వస్తాడను కొంటున్నారు.

పాట్రిక్ హర్లీ సంవత్సరం క్రితం రూజువెల్టు ప్రత్యేకప్రతినిధిగా చుంకింగ్ వచ్చాడు. చైనాలో సంకీర్ణప్రభుత్వం ఏర్పరచడం, చైనా బలగాల నన్నిటినీ ఏకంచేయడం - ఈ ఉద్దేశాలతో ఇతడు చైనా కేంద్రప్రభుత్వంతోనూ, కమ్యూనిస్టు పార్టీతోనూ సంప్రతింపులు సాగించాడు.

కిందటి సంవత్సరంలో ఇతడి ప్రయత్నాలు ఏమీ ఫలించలేదు. దరిమిలాను ఇతడు రెండుసార్లు మాస్కో వెళ్లివచ్చాడు. ఆ విధంగా సూంగ్ మాస్కోవెళ్లడానికి పూర్వరంగం ఏర్పడినది. తత్ఫలితమే చైనారష్యాలమధ్య మొన్న కుదిరిన పరస్పర సహాయ ఒడంబడిక.

ఆగస్టు తీర్మానం అమలు జరపాలి

తిరిగి ఉద్యమానికి తయారు కావాలి

ఆచార్య నరేంద్రదేవు హెచ్చరిక

మదరాసు, ఆగస్టు 28: కాంగ్రెసు స్వంతజాగాయందు, రాయపేటలో తిరిగి మూడేండ్లకు కాంగ్రెసు బహిరంగసభ నిన్న సాయంకాలం జరిగింది. కాంగ్రెసు ఆస్తి తిరిగి వాపసుయిచ్చిన పిమ్మట నిన్న నీసభ నిషిద్ధకాంగ్రెసు సంస్థల యోజనాన్యాయమన సుభాషుబోసు స్మారకనిమిత్తం ఏర్పాటు చేయబడినది. ఆచార్య నరేంద్రదేవుగారు అధ్యక్షత వహించిరి. అనేక వేలమంది స్త్రీలు పురుషులు వచ్చిరి.

వి. ఎం. ఒదేరుల్లా గారు కాంగ్రెసు పతాకమును ప్రతిష్ఠించుచు, పతాకము దేశసేవాపురంధరుల త్యాగాలకు నిదర్శనము అన్నారు.

ఆట్లీ, క్రిప్సులను మనం ఎరుగనివారం కాము, వారు మంత్రులుగ నన్నంత మాత్రాన వేలెలు రెండో లండను ప్రయాణం వల్ల మనకేమో లాభించునని పేరాశలు పెట్టుకోరాదని అధ్యక్షులు తెలిపిరి. ప్రభుత్వమువారు అడ్డయిజరులపాలన త్వరగ ముగించే తొందర జూపుటలేదు. ఎన్నికలు ఆలస్యంగా జరుపుకున్నారనిరి.

సుభాష చంద్రబోసుగారి మరణము నకు విచారం తెల్పుచూ తీర్మానించబడెను. సభవారందరు లేచినిలచి ఒక్క నిముసం నిశ్శబ్దంగా నుండిరి.

నరేంద్రదేవుగారు

ఆచార్య నరేంద్రదేవుగారు, మిత్రమండలివారు యుద్ధంలో విజయం పొందినా స్థిరమగు శాంతి నెలకొల్పుటయందు విజయం పొందలేరనిరి. ధనిక సామ్రాజ్య దేశాలు ప్రపంచ ఆర్థిక సాంఘిక వ్యవహారాలన్నింటిపై పెత్తనం వహించజూచున్నారు. యుద్ధానికి మూలకారణము తొలగించి శాశ్వతమగు శాంతి స్థాపించే వాంఛ నిజంగా వివిధ దేశనాయకుల కుంటేగాని శాంతి నెలకొనదు. బెనెసుగారు సూచించిన బ్రిటిషు విదేశాంగ విధానము సంతృప్తికరంగా లేదు. చీనా, స్పెయిను వ్యవహారములందు బ్రిటిషువారి జోక్యం అనుమానాస్పదంగా ఉంది.

కాంగ్రెసు ఆగస్టు తీర్మానము నేటి ప్రపంచ పరిస్థితులు కనుగుణ్యంగా ఉంది. సామాన్య జనులకు స్వాతంత్ర్యం సంపాదించి, ప్రపంచ శాంతి కాపాడుటకు యితర దేశాలతోకలసి పనిచేయుట కభిలాష వెల్లడించుచున్నది. కనుక సామాన్య జనుల స్వాతంత్ర్య ప్రణాళికయను ఆగస్టు తీర్మానమును మరువరాదు. దానినమలు జరుపుటకు మన సర్వస్వము త్యాగంచేయ సిద్ధంగా నుండవలెను. తిరిగి ఎప్పుడుఉద్యమం వచ్చునాయని సిద్ధంగా ఉండవలెను. సామాన్యజనుల శ్రేయస్సును వృద్ధిచేయగల ఆర్థికవిధానమును తయారుచేసి కాంగ్రెసును దిట్టపరచాలి. కాంగ్రెసు సంకుచిత సాంఘిక దృష్టితో పనిచేయదు. కనుకనే యితర సంస్థలకన్న బలమయినది. ఇండియాకేగాక, యితర ఆసియా దేశాలను బర్మా సింగపూరు మలయాలకుగూడ స్వాతంత్ర్యం సంపాదించుటకుగూడా కాంగ్రెసు పాటుబడును. కాంగ్రెసు నాగరికతకు జీవగర్ర. పాశ్చాత్యదేశాలలో పశ్చిమదేశాల ఆధిక్యం తొలగించుటకు పాటుబడుసంస్థ. కనుక దానినందరు బలపరచాలి. అని నరేంద్రదేవుగారు హెచ్చరించిరి. అధ్యక్షునకు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

ఉత్తర విశాఖ జిల్లాకలెక్టరు

మదరాసు, ఆగస్టు 28 : ఉత్తరవిశాఖ జిల్లాను వేరుచేసి, ప్రస్తుతం సివిలుసర్వీసు అధికారిగ నున్నవారిని క్రొత్త జిల్లాకలక్టరుగ నియమింతురని తెలియుచున్నది.

జనరలిస్సిమో చాంగైషేక్ పూర్తి ఆమోదంతోనే తాను యెనాన్ వెడుతున్నట్లు హార్లీ ప్రకటించాడు. కమ్యూనిస్టు నాయకులు వచ్చాక వారూ చాంగైషేకూ సమావేశ మౌతారనికూడా అనుకొంటున్నారు.

సూంగ్ లండన్ ప్రయాణం

చైనా ప్రధాని డా॥ టి. వి. సూంగు లండను వెళ్ళడానికి అంగీకరించాడు. కాని ఎప్పుడు వెళ్ళేదీ ఇంకా నిర్ణయం కాలేదు. సూంగ్ గడచిన 9 రోజులనుంచీ వాషింగటనులో ఉన్నాడు. మాస్కోనుంచి సరాసరి అక్కడికి వెళ్లాడు.

సోవియట్ పారిశ్రామిక నిపుణులు

పరిశ్రమల విషయంలోను గనుల విషయంలోనూ నిపుణులైన సోవియటు ప్రముఖులు కొందరు ఇవ్వాళ చుంకింగ్ చేరారు. వీరు చైనా యుద్ధోత్పత్తి సంఘంతోనూ, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖతోనూ సంప్రతిస్తారు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 28 :

వేరుసెనగ : (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగుది) క్రొత్తరకం పెషినవ్వు రిటైలు అమ్మేవెం 75-0-0 76-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సీల్స్‌లాక్కుకోనవా) రు. 152-0-0 టెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-0-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0 : రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0 : ఆముదము (మిల్ రిటెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 205-0-0 చక్కెర : కాన్పురు 52-6-1 53-0-4

బంగారు: వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (చిల్లరధర) 48 8-0 పెట్లా బంగారు తులం 70 4-0. పీమవెండి తులము 100-కి (రెడి) 121 0-0 తులం వెండి 1-కి 1-4 0

మద్రాసులోహపుమార్కెటు

ఇనుము కమ్మిచీలలు 1" పౌను 1 కి 0-6-0 2" నుండి 3" 0-5-6 3½ నుండి 6" 0-5-0 ఇనుముకొయ్య మరచీలలు చిలింగు 1 కి 0-14-0 నుండి రూ 1. గొట్టంనూతుల పంపులు 1¼" 1½" రూ 8 నుండి 12-0-0 కుచ్చాయింపు తడిమూతలు ½" రూ 2. ¾" రూ 2-8-0 యం. యస్. డిక్కు పరరపు పట్టెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. అక్సిల్ పట్టెలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం, యస్. లౌండు రేకులు హండ్రెడ్‌వెయిట్ 1 కి ¼" రూ 22-8-0 ¾" రూ 20 ¼" పైగా రూ 17-8-0 గ్యాల్వైజ్డు రేకులు 26 బి.డబ్ల్యూ జి.(హండ్రెడ్‌వెయిట్ 1కి) రూ 24-8-0 24 బి. డబ్ల్యూ. జి రూ 23-8-0 22 బి. డబ్ల్యూ. జి. రూ 23 8 0 పులాముతీగెలు 16 బి. డబ్ల్యూ. జి. (పౌను 1-కి) రూ 6-6 8 బి. డబ్ల్యూ. జి. 0 5 6 యం. యస్. అడ్డగడియలు మరలు పౌ 1 కి ¼" రూ 1 ½" పైగా 0-6-0 నుండి 0-12-0 ఇత్తడి గుండ్రనికడ్డీలు పౌను 1 కి ¼" నుండి ½" రూ 2-8-0 ½" పైగా రూ 2-8-0 రాగి గుండ్రనికడ్డీలు పౌను 1-కి ¼" నుండి ½" రూ 2½" పైగా రూ 2-0-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఆగస్టు 27

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25⅛	25⅛
వాయిదా	25⅛	25⅛

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు పౌను 1-కి

హాజరు	పౌ. 8-12-3
	పౌ 8-12-3

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, ఆగస్టు 27:

వేరుసెనగలు కొరొమాండల్ వస్త్ర – ఇండియా తూర్పుకోస్తా వరుకు దన్ను 1 కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 35 0-0	పౌ. 35 0-0
డిసెంబర్ పశ్చిమకోస్తా వరుకు దన్ను 1 కి నామకం	పౌ. 35-0-0	పౌ 35-0-0/

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 7

న్యూయార్కు దూది: అక్టోబరు	22 53	22.53
డిసెంబరు	22.58 / 22 58	జనవరి 22 52 / 22.52
మార్చి	22 43 / 22 49	మే 22.43/ 22 44
జూలై	22.03/22.04	అక్టోబరు 20.87/ 20 89
డిసెంబరు	20 85 / 20 89.	

జనవరి	—	—
మిడ్లింగ్ హాజరు		22.94
అక్టోబరు (గరిష్ఠధర)		22 65
(కనిష్ఠధర)		22 53

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెల	22 55
నేటి ముగింపు వెల	22 53

బిడ్డ ఆహారం తిన నప్పుడు

ఆలస్యం, తన పిల్ల కడుపులో ఏమిజరుగుతుందో, ఎలా పిల్ల కడుపులో ఏమిజరుగుతుందో, ఎలా పిల్ల కడుపు చురుకుగా ఉంటుందో తెలియక తల్లులు ఆందోళనపడుదురు. పిల్లలు ఆరోగ్యవంతులు అయినట్లు కనపడుచు, పిల్లలు తరిగే అన్నపానాలు అజీర్ణమౌతూనుండు. పండ్లు మొలిచే కాలంలో కలిగే బాధలు, అజీర్ణ విరేచనాలూ వారు ఎంత ప్రాణాంతకమైనవి కలుగుచుండు. ఇట్టిక్షణములలో ఏ ఇబ్బందేనా లేకుండా గ్రైప్ సిరప్ ఇవ్వండి.

అతనికి గ్రైప్ సిరప్ ఇవ్వండి

మైసూరు గవర్నమెంటు ప్రాడక్టు. B.2

సోల్ సెల్లింగ్ యేజంట్లు: బెట్టు అండ్ కో లిమిటెడ్, మదరాసు.

ఆహారము, జీర్ణశక్తి

పిండిపదార్థములు జీర్ణమగుటకు కావలసిన అమ్లపదార్థములు ప్రకృతియే పంచిపెట్టును.

ప్రకృతి ప్రసాదించకపోయిన మీ ఆహారములు జీర్ణముచేయుటకు బెంగాల్ ఇమ్యూనిటీవారి బై-డయస్టేస్ ఉన్నది.

బై-డయస్టేస్ BI-DIASTASE

కేవలము తరుమూలికల నుంచి తయారు చేయబడినది.

ఆహారపదార్థము జీర్ణమగుట కనువుగ ద్రవరూపమునకు దింపును. అజీర్ణము, మందాగ్ని, వాయురోగము, అధికామ్లపిత్తము, గుండెలలో మంట మొదలగువాటిని నివారించును.

బెంగాల్ యిమ్యూనిటి కంపెనీ లిమిటెడ్, కలకత్తా.



స్వల్ప భూమిలో అధికముగా పండించుడు

ఆహారపదార్థములను ఎక్కువగా పండించుటకు మీ యొక్క కర్తవ్యమే కాకుండ జాతీయ ఆవశ్యకత కూడా అగును. ఎక్కువగా పండించిన మీకు, మీ దేశమునకు ఎక్కువ ఆహారము లభించును. ఇందుకుగాను మీ భూమిని ఎక్కువ సారవంతముగా చేయవలెను.

భూమిలో నుండు లవణములను పైర్లు తీసుకొనుటచేత అచ్చటి లవణములు తక్కువగును.

తాతావారి 'సూర్య మెన్యూర్ మిక్స్చర్'ను యుపయోగించిన ఆ లవణములను భూమిలో దిగవిడిచి ఎక్కువ సారవంతముగా చేయును. ప్రతి పైరుకు ఎంత లవణము అవసరమో దానికి తగినట్లు ఎరువు తయారు చేయబడినది. మీ భూములకు 'సూర్య మెన్యూర్ మిక్స్చర్'ను వేసి ఎక్కువ పంటను పండించుడు.

SURYA

సూర్య మెన్యూర్ మిక్స్చర్

* తోటలలో కాయకూరలకు * తేయాకు * టెంకాయ
* వుల్లగడ్డలు * చెరకు * రబ్బరు
* వరి * కాఫి * ప్రత్తి

వీటిని పండించుటకు ప్రత్యేక ఎరువు గలదు.

తయారుచేసినది: ది తాతా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్.

టాంకో సేల్స్ డిపార్టుమెంటుకు వ్రాసి తెలిసికొనుడు.

టాంకో సేల్సు డిపార్టుమెంటు, మద్రాసు - సికింద్రాబాదు.

Copyright: The Tata Oil Mills 1937(L)LTD

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.